


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 19-07-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 269 పేజీలు : 8 వెల : 1 రూపాయి



# కొనసాగుతున్న వలంటీర్ల ఇంటర్వ్యూలు



నాతవరం : గ్రామ వలంటీర్ల ఇంటర్వ్యూలు 8వ రోజుకు చేరుకున్నాయి. గురువారం గునుపూడి, మన్యపురట్ల, వైడి పేట పంచాయతీలకు సంబంధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. సూపరిండెంటెంట్ బి.సత్య నారా యణ, ఈవోపిఆర్‌డి ఎల్.యాదగిరీశ్వరరావులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ నెల 23వరకు ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

## నేషనల్‌మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు
# నలుగురు విద్యార్ధులు ఎంపిక

భీమునిపట్నం : స్థానిక సిబిఎం హైస్కూల్ కు చెందిన నలుగురు విద్యార్థులకు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ లకు ఎంపిక అయ్యారని కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ గత సంవత్సరం నవంబర్ లో నిర్వహించిన పరీక్షకు ఈ స్కూల్ నుంచి 16 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో తొమ్మిదవ తరగతి చదువు చున్న జి.సాయి సంపత్,పి. సాయి సంపత్,వి రాజేష్, యు.ఎల్లాజీలు స్కాలర్ షిప్ లకు ఎంపిక అయ్యారని పాటశాల కరస్పాండేంట్ కుమారి తెలిపారు.

వీరికి ఏడాదికి పన్నెండు వేలు చొప్పున నాలుగు సంవత్సరాలు వరకూ కేంద్రం స్కాలర్ షిప్ మంజూరు చేస్తున్నాదని అన్నారు.

# ప్రసాద్‌రెడ్డి నియామకంతో ఏయూకు మంచిరోజులు



భీమునిపట్నం : ఆంధ్రా యూనివర్సిటీ ఖ్యాతి విశ్వవ్యాప్తం అవుతుందనీ స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు రాజేటి బసవ కృష్ణమూర్తి అన్నారు. ఆయన మాట్లా డుతూ ఆంధ్ర యూనివర్సిటీ నూతన ఉప కులపతిగా ఆచార్య వి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి నియామకంతో ఆంధ్ర విద్యాలయ ఖ్యాతి విశ్వ వ్యాప్తం చెందుతుందని తెలిపారు. ఈ సంద ర్భంగా గురువారం కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఆచార్య ప్రసాద్ రెడ్డిని కలిసి అభినందనలు తెలిపానని చెప్పారు. గతంలో రిజిస్ట్రార్‌గా, రెక్టార్‌గా ప్రసాద్ రెడ్డి సేవలు అభినంద నీయమని, ఆయన హయాంలోనే ఎన్నో అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు కుదిరాయని గుర్తు చేశారు. విద్యార్థులను, విద్యార్థుల యొక్క సమస్యలు ఉప కులపతి దృష్టికి తీసుకెళ్లడంలో స్టూడెంట్స్ నైట్ నెట్వర్క్ ముఖ్య భూమిక పోషిస్తుందని బసవ కృష్ణమూర్తి తెలియజేశారు.

# రైతుల ఆత్మహత్యలను నివారించండి

**- జిల్లాలో షుగర్ బకాయిలు చెల్లించాలి - కరువుపై ప్రభుత్వం స్పందించాలి**
**- సిపిఎం నాయకులు డిమాండ్**



దేవరాపల్లి : రాష్ట్రంలో రైతు అత్మహత్యలను నివారించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమండ్ చేశారు .మండలంలోని రైవాడ ,దేవరాపల్లి గ్రామాల్లో రైతులతో కలిసి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి .వెంకన్న గురువారం ఆకుమాళ్లను పరిశిలించారు .అనంతరం ఆయన విలేకర్లతో మట్లాడారు .రాష్ట్రంలోని అన్ని జిల్లాలో వర్షభావ పరిస్థితుల వలన గత ఏడాది కంటే ఈ ఏడాది కరవు పరిస్థితులు తీవ్రంగా కనిపిస్తున్నాయన్నారు .వరి విత్తనాలు ప్రభుత్వం సక్రమంగా సరఫరా చేయకపోయినా బయిట అధిక ధరలకు విత్తనాలు కొనుగొలు చేసి విత్తనాలు వేస్తె ,అరకొర వర్షాలతో విత్తనం నాటక నారుమళ్లు ఎండిపోతున్నాయని అన్నారు .కొంతమంథి రైతులు బోరుబావిలోని నీళ్ల తోడి నారుమళ్లు తడుపు కొనే దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో రైతులకు అప్పుల భారం అధికమై ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు .నిన్న చోడవరం మండలం రేవళ్ళుకు చెందిన జామి పోలి నాయుడు ,ఇతర జిల్లాలోని మరో ఇద్దరు యువ రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని తెలిపారు .ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతాంగాన్ని ఆదుకోవాలని ,దీనితో పాటు జిల్లాలో షుగర్ ప్యాక్టరీ నుంచి రైతులకు రావాల్సిన బకాయాలను వెంటనే చెల్లించాలని సిపిఎం నాయకులు వెంకన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కోటవురట్లలో
# 18 సచివాలయాలు

కోటవురట్ల : మండలంలో 18 సచివాలయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసినట్లు ఎంపిడిఒ సువర్ణరాజు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కోటవురట్ల మేజర్ పంచాయతీ పందూరు, చౌడువాడ, కైలాసపట్నం, లింగాపురం, అన్నవరం, బికెపల్లి, జల్లూరు, రామచంద్రపాలెం, యండపల్లి, రాజుపేట, కె.వెంకటాపురం, తంగేడు, బోడపాలెం, కొడవటిపూడి, చినబడ్డేపల్లి, పికెపల్లి, పాములవాక గ్రామాలను సచివాలయంగా గుర్తించామన్నారు.

## భీమిలి గవర్నమేంట్ పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షులుగా భీమారావు



భీమునిపట్నం : ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ పెన్షనర్ అసోసియేషన్ భీమిలి తాలూకాకు అధ్య క్షులు తట్టికోట భీమారావు, ట్రెజ రర్‌గా వి.నర్సింగరావు లు ఎన్ని కయ్యారు, ఇదివరకు వున్న అధ్య క్షులు అకాల మరణం తో గురువారం పెన్షనర్ అసోసియేషన్ సభ్యులు వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నర్సీపట్నం ఏఎస్‌ఒగా ఆర్‌ఎస్‌ఎన్.రాజు

నర్సీపట్నం : నర్సీపట్నం డివిజన్ సహాయ పౌర సరఫరాల అధికారి(ఎఎస్‌ఒ)గా ఆర్‌ఎస్‌ఎన్.రాజు నియమితులయ్యారు. ఇక్కడ ఏఎస్‌ఒగా పని చేసిన మధుసూధనరావును విశాఖ డివిజన్‌కు బదిలీ చేశారు. నాలుగు నెలలుగా ఖాళీగా ఉన్న ఈ పోస్టును ఇప్పుడు భర్తీ చేశారు. కొత్తగా నియమితులైన రాజు విజయనగరం డివిజన్ నుంచి ఇక్కడికి బదిలీ చేశారు. ఈయన గతంలో కోటవురట్ల డిప్యూటి తహశీల్దార్‌గా పని చేశారు.

## ఎంపిడిఒ కార్యాలయ సూపరిండెంటెంట్‌గా చంద్రశేఖర్

రోలుగుంట : స్థానిక మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకునిగా తిరిగి చంద్రశేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు చేపట్టారు. చంద్రశేఖర్ ఇదే కార్యాలయంలో పని చేస్తూ ఎనిమిది నెలల క్రితం వ్యక్తిగత కారణాలతో దీర్ఘకాలిక సెలవులో వెళ్లారు. ఇటీవల బదిలీల ప్రక్రియలో చంద్రశేఖర్‌ను తిరిగి పోస్టింగ్ ఇచ్చారని తెలిసింది.

## నాతవరం పిఆర్‌ఎఇగా రామజగన్నాధరావు

నాతవరం : నాతవరం పిఆర్ ఎఇగా రామజగన్నాధరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో యలమంచిలి మండల ఇంజనీరింగ్ అధికారిగా పని చేసి ఇటీవల బదిలీలలో భాగంగా ఇక్కడకు వచ్చారని తెలిపారు.

## ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి



కళాశాలలో మొక్కలు నాటుతున్న దృశ్యం

నర్సీపట్నం : ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని పెదబొడ్డేపల్లి డాన్‌బాస్కో జూనియర్, డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ బ్రదర్ రవి అన్నారు. గురువారం రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ(ఏపిఎస్‌-ఎస్‌డిసి) ఆధ్వర్యంలో కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బ్రదర్ రవి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటడం ఒక బాధ్యతగా తీసుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మొక్కలు నాటి దాన్ని సంరక్షించుకోవాలన్నారు. ఏపిఎస్‌ఎస్‌డిసి కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ పుట్టిన రోజు నాడు ఒక మొక్కను నాటాలన్నారు. ఏపిఎస్‌ఎస్‌డిసి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గొలుగొండ పరిపాలానాధికారిగా రామచంద్రనాయుడు



గొలుగొండ : గొలుగొండ మండల పరిషత్ పరిపాలానాధికారిగా మిడతాన రామచంద్రనాయుడు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన మునగపాక మండలం నుంచి బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో పని చేస్తానని చెప్పారు.

## రాచపల్లి పంచాయితీ కార్యదర్శిగా నాగేశ్వరరావు

మాకవరపాలెం : రాచపల్లి పంచాయతీ కార్యదర్శిగా కె.నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన అనంత్‌నాగ్‌కు పద్మనాభం మండలానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో పెదబయలు మండలం గిన్నెలకోటలో పని చేస్తున్న నాగేశ్వరరావును నియమించారు. ఈమేరకు ఆయన విధుల్లో చేరారు. రాచపల్లితో పాటు రామన్నపాలెం పంచాయతీకి కూడా తానే ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తానన్నారు. ఈ పంచాయతీల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# అనాథ పిల్లలకు భోజనాలు ఏర్పాటు



భీమునిపట్నం : స్థానిక గొల్ల కుమ్మరి పాలెం లో ఉన్న అనాధ బాలల సంరక్షణ కేంద్రం లో గురువారం తుమ్మ నీల కంఠేశ్వరరావు. తుమ్మ ఊర్వశి ల 6 వ వర్థంతి సందర్భంగా వారు కుటుంబ సభ్యులు శ్రీనివాస్ చౌదరి , దీపా చౌదరి లు మన కుటుంబం ఛారిటబుల్ ట్రస్టు అనాధ బాలల సంరక్షణ కేంద్రం లో ఉన్న అనాద పిల్లలకు భోజనము ఏర్పాటు చేశారు వారికి వుయ్ కేర్ యు మరియు హెల్పింగ్ హేండ్స్ తరుపున ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే చిట్టివలస వాస్తవ్యులు రంగూరి రాంబాబు (శ్రీ రంగూరి కన్నారావు ఛారిటబుల్ ట్రస్ట్) మరియు ఎస్ ఆర్ ఎల్ డెంటల్ హాస్పిటల్ డా. రంగూరి గణేష్ కన్నా మన కుటుంబం ఛారిటబుల్ ట్రస్టు అనాధ బాలల సంరక్షణ కేంద్రం పిల్లలకు టూత్ పేస్ట్ లు అందజేసారు. వీరికి వుయ్ కేర్ యు మరియు హెల్పింగ్ హేండ్స్ తరుపున ధన్యవాదాలు తెలిపారు.

## నేడు విఎంఆర్‌డిఏ తొలి ఛైర్మన్‌గా ద్రోణంరాజు శ్రీనివాసరావు పదవీ బాధ్యతలు

### విఎంఆర్‌డిఏ ఇన్‌ఛార్జి కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం : విఎంఆర్‌డిఏ తొలి ఛైర్మన్‌గా ద్రోణంరాజు శ్రీనివాసరావు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించ నున్నారు. 2018 సెప్టెంబర్ 5వ తేదీన వుడా వి ఎం ఆర్ డి ఏ గా మారిన తర్వాత మొట్ట మొదటగా ద్రోణంరాజు శ్రీనివాస రావు ను ప్రభుత్వం ఛైర్మన్ గా నియమించింది. ద్రోణమ్ రాజు శ్రీనివాస రావు శుక్రవారం మధ్యాన్నం 1.30 నుండి 2 గంటల మధ్య వి ఎం ఆర్ డి ఏ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరిస్తారని వి ఎం ఆర్ డి ఏ ఇన్ చార్జ్ కమిషనర్ డా. జి. సృజన తెలిపారు. 3వ అంతుస్తు లో నున్న గత ఛైర్మన్ చాంబర్ను కొత్త ఛైర్మన్ కోసం సిద్ధం చేస్తున్నారు. ద్రోణంరాజు శ్రీనివాస రావు తండ్రిగారైన స్వర్గీయ ద్రోణమ్ రాజు సత్య నారాయణ వుడా ఏర్పడిన తర్వాత 1978 నుండి 1981 వరకు మొట్టమొదటి ఛైర్మన్ గా వ్యవహరించారు. తండ్రి తర్వాత 40 యేళ్ళ అనంతరం మరలా కొడుకు ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిం చడం విశేషం.

## దళితుడును బహిరంగంగా కొట్టిన వారిని అరెస్టు చేయాలి

### డిహెచ్‌పిఎస్ డిమాండ్



విఆర్‌ఎను పరామర్శిస్తున్న నాయకులు

నర్సీపట్నం : విధుల్లో ఉన్న విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ ఆశీర్వాదంను కులం పేరుతో దూషించి అందరి ముందు తన్ని చంపడానికి ప్రయత్నించిన సుర్ల సతీష్, కాళ్ల రాము నాయుడును తక్షణమే అరెస్టు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి అసోసియేట్ అధ్యక్షులు డిసిహెచ్.రాజుబాబు, సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. గురువారం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విఆర్‌ఎను పరామర్శించారు. విషయంపై నాతవరం ఎస్సైతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నాతవరం మండలం శృంగవరం గ్రామంలో విఆర్‌ఒ కార్యాలయం వద్ద బహిరంగంగా జరిగిన సంఘటన అన్నారు. రాష్ట్రపతి దళితుడైనా, హోంమంత్రి దళితులైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అండతోనే దళితులపై దాడులు జరుగుతున్నాయన్నారు. అట్రాసిటీ కేసు నమోదు చేసి దోషులను అరెస్టు చేయాలన్నారు.

బాధితుడు కుటుంబానికి ప్రాణహాని ఉందని, వారికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచ్, గ్రామ వీఆర్వో ప్రజలు చూస్తుండగా దాడి జరగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు రామునాయుడు, గురుబాబు, నాసా కోఆర్డినేటర్ శ్రీనివాస్, శృంగవరం గ్రామస్థులు పాల్గొన్నారు.

# నాలుగవ వార్డు గాయత్రీనగర్ కాలనీ వాసులను అప్రమత్తం చేయండి

**కమిషనర్ జి.సృజన**

- **ఒకటవజోన్ నాలుగవ వార్డు సందర్శన, పరిశీలన**
- **అనధికార వాటర్ ప్లాంట్ సీజ్, జరిమాన**
- **జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం కాలనీ 19 బ్లాకుల ఇళ్ళు, యుజిడి లీకేజిలను అరికట్టండి**
- **అన్ని కాలువలు, లీకేజిలను గుర్తించి వివరాలు ఇవ్వండి**
- **జోనల్ కమిషనర్, ఇఇలకు ఆదేశించిన కమిషనర్**
- **ఆరు బయట కట్టెల పొయ్యి, బహిరంగ మలవిసర్జన చెత్త లేకుండా చైతన్యవంతం చేయండి**
- **ప్రజారోగ్యంకు హాని కలిగిస్తే జరిమాన విధించండి**
- **నిర్లక్ష్యం వహిస్తే అనారోగ్యం బారిన పడతారు.**
- **అన్ని బ్లాకులలో సమావేశం నిర్వహించండి**



విశాఖపట్నం : నాలుగవ వార్డు గాయత్రీనగర్ కాలనీ వాసులు పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తం కావాలని జివియంసి కమిషనర్ డా.జి.సృజన పేర్కొన్నారు. పి.యం. పాలెం నాలుగవ వార్డు గాయత్రీనగర్ లోని జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం కాలనీ బ్లాకు నెంబరు 3, బ్లాకు నెంబరు 7 లలో గురువారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు, మహిళలు ఫిర్యాదులను విన్నారు. పైపులు, యుజిడి లీకేజీలను పరిశీలించి సరిదిద్దాలని ఆదేశించారు. మూడవ బ్లాక్‌లో అనధికారకంగా నిర్వహిస్తున్న నీటి ప్లాంట్‌ను సీజ్ చేసి జరిమాన విధించాలని ఆదేశించారు. అన్ని కాలువలు, యుజిడి, పైపుల లీకేజీలను గుర్తించి వివరాలు అందజేయాలని పేర్కొన్నారు. కాలనీలోని 19 బ్లాకులకు చెందిన లీకేజీలను గుర్తించి వివరాలు శుక్రవారం అందజేయాలని జోనల్ కమిషనర్ దుర్గాప్రసాద్, ఇఇ ఎన్.దిలీప్ లను ఆదేశించారు. మహిళలు ఆరుబయట కట్టెలతో వంటచేయరాదని, గ్యాస్ పొయ్యిలు ప్రభుత్వం ఇచ్చినందున వాటినే వినియోగించాలని కోరారు. అదేవిధంగా కుటుంబ సభ్యుల గురించి వివరాలు అడుగగా ఆరు బయటకు వెళ్ళారని చెప్పగా టాయిలెట్స్ ఉన్నాయి, వాటిని వినియోగించాలని కోరారు. ఇకపై ప్రజారోగ్యానికి, మీ కుటుంబ సభ్యులకు అనారోగ్యం వస్తే ఇబ్బందులు ఎదురువుతాయని ఇకపై జరిమాన విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. రిసోర్స్ పర్సన్లు, యుసిడి, యస్.హెచ్.జిలు లతో బ్లాకుల వారీగా సమావేశం నిర్వహించి ఆరుబయట వంటలు చేయకుండా, బహిరంగ మలవిసర్జన, బ్లాకుల నుండి చెత్తను విసర వేయడం పై ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ దుర్గాప్రసాద్, ఇఇ దిలీప్, ఏ.యం.ఓ.హెచ్ డా.యస్.జయరాం, ఏసిపి హరిబాబు, ఏ.ఇ రత్నాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సచివాలయం ఏర్పాటు సర్వేకు

## సహకరించండి : కమిషనర్ ఎస్.ఎస్.వర్మ

విజయనగరం : విజయనగరం పట్టణంలో ప్రతీ వార్డులో వార్డు సచివాలయం ఏర్పాటు చేయు నిమిత్తం కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కమిషనర్ ఎస్.ఎస్.వర్మ గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పధకాలను, కార్యక్రమాలను వార్డు స్థాయిలో ప్రతీ వ్యక్తి వద్దకు చేర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వార్డు సచివాలయాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా సచివాలయం ఏర్పాటు కొరకు ప్రతీ ఇంటివద్దకు కార్పొరేషన్ నుండి సిబ్బంది వచ్చి సర్వే నిర్వహిస్తున్నారన్నారు. కుటుంబ యజమాని ఆధార్ నెంబర్, ఇతర వివరాలను తెలియజేయాలని కోరారు. కొత్తగా నియమించబోయే వార్డు వాలంటీర్లు వార్డు సచివాలయంతో అనుసంధానమై, నేరుగా ఇంటికి వచ్చి ప్రభుత్వ పధకాలను డోర్ డెలివరీ చేస్తారన్నారు.




# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 19-07-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 269 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# కొలువుల సర్కార్

- 1,33,867 ఉద్యోగాలకు త్వరలోనే నోటిఫికేషన్
- ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- ఆంగన్‌వాడీ జీతాల పెంపు
- ఆక్వా రైతులకు రూ. 1.50కే యూనిట్ విద్యుత్
- గ్రామ సచివాలయాలకు ఆమోదం
- నామినేటెడ్ పదవుల్లో బడుగులకు 50% రిజర్వేషన్లు
- మంత్రివర్గ భేటిలో వైసీపీ సర్కార్ కీలక నిర్ణయాలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. గురువారం ఉదయం సీఎం వైఎస్ జగన్ అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న బిల్లులకు, చట్టసవరణ ముసాయిదాకు ఆమోదం తెలిపింది. వాటిలో భాగంగా.. కౌలు రైతుల కోసం రూపొందించిన బిల్లుకు ఆమోదం తెలిపింది. యాజమాని హక్కులకు భంగం కలగకుండా.. 11 నెలల పాటు రైతులు సాగు ఒప్పందం కుదుర్చుకునేలా బిల్లు తీసుకువచ్చింది. మద్య నిషేదం దిశగా ప్రభుత్వం తొలి అడుగు వేసింది. ఇకపై మద్యం దుకాణాలను ప్రభుత్వమే నిర్వహించేలా రూపొందించిన ముసాయిదా బిల్లుకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. అలాగే ఆక్వా రైతులకు రూ. 1.50కే యూనిట్ విద్యుత్ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. దీంతో ప్రభుత్వంపై ఏడాదికి రూ. 417 కోట్ల భారం పడనుంది. చిత్తూరు జిల్లా ఏర్పేడు మండలం విక్రుతమాల గ్రామంలో ఏపీఐఐసీకి 149 ఎకరాలు అప్పగిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

చిత్తూరు జిల్లా ఏర్పేడు మండలం విక్రుతమాల గ్రామంలో ఏపీఐఐసీకి 149 ఎకరాలు అప్పగిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అంగన్‌వాడీల జీతాల పెంపుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో 11,114 గ్రామ సచివాలయాలు, పట్టణ ప్రాంతాల్లో 3,786 వార్డు సచివాలయాల ఏర్పాటుకు కేబినెట్ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గడువు ముగిసిన స్థానిక సంస్థల్లో ప్రత్యేక అధికారుల నియమాకానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎస్సీ, ఎస్టీ గృహావసరాలకు 200 యూనిట్ల విద్యుత్‌ను అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపింది.

## జాబిల్లిపైకి వెళ్లేది జులై 22

### చంద్రయాన్ - 2 ప్రయోగానికి తేదీ ఖరారు చేసిన ఇస్రో



దిల్లీ: సాంకేతిక సమస్యలతో ఇటీవల నిలిచిపోయిన చంద్రయాన్-2 ప్రయోగాన్ని మళ్లీ ఈ నెల 22న నిర్వహించనున్నట్లు భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం ఇస్రో గురువారం అధికారికంగా వెల్లడించింది. సాంకేతిక కారణాలతో జులై 15న నిలిచిపోయిన చంద్రయాన్ - 2ను ప్రయోగాన్ని తిరిగి జులై 22(సోమవారం) మధ్యాహ్నం 2.43 గంటలకు ప్రయోగించనున్నాం అని ఇస్రో ట్వీట్ చేసింది.

ఈనెల 15వ తేదీ వేకువ జామున చంద్రయాన్-2 ప్రయోగానికి 56 నిమిషాల ముందు... క్రయోజనిక్ ఇంజిన్ ట్యాంకర్‌లోని ప్రెజర్ బాటిల్‌లో లీకేజీ ఏర్పడటంతో ప్రయోగాన్ని వాయిదా వేసిన సంగతి తెలిసిందే. సోమవారం మధ్యాహ్నానికి ఇంధనాన్ని వాహకనౌక నుంచి తీసేశారు. తమిళనాడులోని మహేంద్రగిరి ఎల్‌పీఎస్‌సీ కేంద్రానికి చెందిన శాస్త్రవేత్తలు వాహకనౌకను తమ అధీనంలోకి తీసుకుని అప్పటి నుంచి వివిధ రకాల పరీక్షలు చేపట్టారు. క్రయోజనిక్ ఇంజిన్ ట్యాంకర్‌లో ప్రెజర్ బాటిల్ లీకేజీ వల్లే 30 నుంచి 320 బార్లు ఉన్న పీడనం 290కు పడిపోయినట్లు గుర్తించారు. ఆ సమస్యను అధిగమించే చర్యలు చేపట్టారు. ఈ లోపాన్ని ప్రయోగ వేదికపైనే సరిచేసే వీలుండటంతో ఆ పనుల్లో నిమగ్నమయ్యారు.

ఆదివారం సాయంత్రం 6.43 గంటల నుంచి కౌంట్‌డౌన్ ప్రారంభం కానున్నట్లు సమాచారం. 20 గంటల పాటు కౌంట్‌డౌన్ ప్రక్రియ నిర్వహించాక...

జీఎస్ఎల్‌వీ-మార్క్3ఎం1 సోమవారం మధ్యాహ్నం 2.43 గంటలకు నింగిలోకి చంద్రయాన్-2 ఉపగ్రహాన్ని తీసుకెళ్లనుందని చెబుతున్నారు.

## అయోధ్యపై మరికొద్దిరోజులు మధ్యవర్తిత్వమే

దిల్లీ: అయోధ్యలోని రామ జన్మభూమి - బాబ్రీ మసీదు భూవివాదం సమస్య పరిష్కారంలో మరికొద్ది రోజులు మధ్యవర్తిత్వమే కొనసాగనుంది. అయోధ్య కేసుపై నేడు విచారణ చేపట్టిన న్యాయస్థానం.. జులై 31 వరకు మధ్యవర్తిత్వం కొనసాగించాలని కమిటీని ఆదేశించింది. దీనికి సంబంధించిన నివేదికను ఆగస్టు 1న ఇవ్వాలని సూచించింది. దాన్ని పరిశీలించిన అనంతరం తదుపరి కార్యాచరణపై ఆగస్టు 2న నిర్ణయం తీసుకుంటామని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది.

అయోధ్య వివాదంలో

తరువాయి 4లో..



## నేనూ వైఎస్ఆర్ ఆప్తమిత్రులం : చంద్రబాబు

అమరావతి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, తాను అత్యంత ఆప్త మిత్రులమని ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు శాసనసభలో వ్యాఖ్యానించారు. తామిద్దరూ ఒకే గదిలో నిద్రించిన ఘటనలూ ఉన్నాయని, ఆయనతో రాజకీయ వైరుధ్యం తప్ప వ్యక్తిగత విభేదాలేమీ లేవని ఆయన అన్నారు. అక్రమనిర్మాణాలపై శాసనసభలో వైఎస్ విగ్రహాల అంశం ప్రస్తావనకు వచ్చింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. వైఎస్ విగ్రహాల పట్ల తనకేమీ అసూయలేదని .. వాటిని కూల్చి వేయాలని కూడా తాను డిమాండ్ చేయడం

తరువాయి 4లో..

### ప్రపంచ కుబేరుల

## జాబితాలో జెఫ్ నం.1

### మూడోస్థానానికి పడిపోయిన బిల్‌గేట్స్



దిల్లీ: ఆమెజాన్ సీఈవో జెఫ్‌బెజోస్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడి స్థానాన్ని పదిల పరుచుకున్నారు. ఇటీవల బ్లూంబర్గ్ బిలియనీర్ ఇండిక్స్ విడుదల చేసిన జాబితాలో ఈయన తొలిస్థానంలో నిలిచారు. బెజోస్ తర్వాత రెండో స్థానంలో కొనసాగుతున్న మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ సహవ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌కు ఈ సారి మాత్రం షాక్ తగిలింది. గేట్స్‌ను వెనక్కి నెట్టి ఎల్వీఎంహెచ్ సీఈవో బెర్నార్డ్ ఆర్నాల్ట్ రెండో స్థానంలో నిలిచారు. ఆర్నాల్ట్ మొత్తం ఆస్తుల విలువ 108 బిలియన్ డాలర్లు కాగా, గేట్స్ ఆస్తుల మొత్తం 107 బిలియన్ డాలర్లుగా ఉంది.

అమెజాన్ చీఫ్ బెఫ్ బెజోస్ తన భార్య మెకంజీ బెజోస్‌కు భారీగా భరణం సమర్పించుకున్నప్పటికీ 125బిలియన్ డాలర్లతో తొలిస్థానంలో నిలిచారు. బిల్‌గేట్స్ తన సంపదలోని 35 బిలియన్ డాలర్లను గేట్స్ అండ్ మిలిందా సంస్థకు విరాళంగా ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఆయన సంపద 107 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇక

తరువాయి 4లో..

### సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన

## మేజర్ జనరల్



అమరావతి : భారత ఉప ప్రాంతీయ సైనికాధికారి మేజర్ జనరల్ శ్రీనివాసరావు గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలుసుకున్నారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత మర్యాదపూర్వకంగా ఈ భేటీ జరిగిందని అధికార వర్గాలు తెలిపాయి. శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రాష్ట్రాలకు ఉప ప్రాంతీయ కమాండింగ్ జనరల్ ఆఫీసర్‌గా ఉన్నారు.

ఇలా ఉప ప్రాంతీయ సైనికాధికారి నూతనంగా పదవి స్వీకరించిన ముఖ్యమంత్రులను మర్యాదపూర్వకంగా కలవడం అనేది ఒక ఆనవాయితీ.



# విజయభాను

## సంపాదకీయం

## కుల్‌భూషణ్‌కు ఊరట

పాకిస్థాన్ చెరలో ఉండి, మెడపై ఉరితాడు ఊగిసలాడుతున్న కుల్‌భూషణ్ జాదవ్‌కు అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పుతో ఊరట లభించడం హర్షణీయం. కుల్‌భూషణ్‌కు పడిన శిక్షను తగు రీతిలో సమీక్షించి, పునఃపరిశీలించాలని న్యాయస్థానం ఆదేశించింది. అప్పటివరకు శిక్షను నిలిపివేసింది. కుల్‌భూషణ్‌కు భారత దౌత్యకార్యాలయాన్ని సంప్రదించే హక్కు ఉందని కూడా న్యాయస్థానం స్పష్టం చేసింది. పాకిస్థాన్ వియెన్నా ఒడంబడికకు భంగం కలిగించిందని కూడా న్యాయస్థానం తప్పుబట్టింది. కుల్‌భూషణ్‌కు పడిన మరణశిక్షను రద్దుచేసి స్వదేశానికి రానివ్వాలన్న భార త్ విజ్ఞప్తిని న్యాయస్థానం ఆమోదించలేదు. అయినప్పటికీ కుల్‌భూషణ్‌కు ఊరట కల్పిస్తూ వచ్చిన ఈ తీర్పు భారత్ సాధించిన విజయంగా చెప్పుకోవచ్చు. మొత్తం పదహారు మంది న్యాయమూర్తులలో పాకిస్థాన్ మినహా మిగతా అందరూ ఏకాభిప్రాయంతో ఈ తీర్పును వెలువరించారు. అమెరికా, చైనా దేశాలకు చెందిన న్యాయమూర్తులు కూడా భారత్‌కు అనుకూలంగా వ్యవహరించడం గమనార్హం. కుల్‌భూషణ్‌ను పాకిస్థాన్‌లోని సైనిక న్యాయస్థానం విచారించింది. ఈ కేసును విచారించిన సైనికాధికారులకు న్యాయశాస్త్ర పట్టాలేదు. దీనిని బట్టి కులభూషణ్ విచారణ, శిక్ష వేయడం ఏ కోణంలో చూసినా సమర్ధనీయం కాదు. కుల్‌భూషణ్ గూఢచారి కనుక భారత దౌత్యకార్యాలయంతో మాట్లాడనిస్తే తాను సేకరించిన రహస్యాలను చేరవేస్తాడనే పాకిస్థాన్ బలహీనమైన వాదన నెగ్గలేదు. యుద్ధ ఖైదీలను కూడా మానవీయంగా చూడాలని అంతర్జాతీయ న్యాయసూత్రాలు చెబుతున్నాయి.

పుల్వామా దాడి తర్వాత నెలకొన్న ఉద్రిక్తత క్రమంగా సడలుతున్నదని ఈ చర్చలు సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కుల్‌భూషణ్ ఉదంతం రెండుదేశాల మధ్య వైషమ్యాలకు దారి తీయకూడదు. కుల్‌భూషణ్‌పై వచ్చిన తీర్పును పాకిస్థాన్ సానుకూల దృక్పథం తో చూడాలె. వైషమ్యాల వల్ల రెండు దేశాలూ నష్టపోతాయి. సార్క్ స్ఫూర్తితో వాణిజ్య సంబంధాలను విస్తరించుకుంటే ఇరుదేశాలూ లాభపడుతాయి. ముందుగా రెండుదేశాల ప్రజల మధ్య సత్సంబంధాలను పెంపొందించాలె. పాలకులు, మీడియా వైషమ్యాలు పెంచకుండా సంయమనంతో వ్యవహరించాలె.

అటువంటిది కులభూషణ్ పట్ల పాకిస్థాన్ ఇంత నిర్దాక్షిణ్యంగా వ్యవహరించడాన్ని అంతర్జాతీయ సమాజం ఆమోదించడం లేదని న్యాయస్థానం తీర్పుతో స్పష్టమైంది. కుల్‌భూషణ్‌ను పాకిస్థాన్ 2016 మార్చి మూడవ తేదీన అరెస్టు చేసింది. భారత్ చెబుతున్న వివరాల ప్రకారం- కుల్‌భూషణ్ జాధవ్ నావికాదళాధికారిగా కొంతకాలం పనిచేసి స్వచ్ఛందంగా పదవీ విరమణ పొందారు. ఆ తర్వాత వ్యాపారాలు చేసుకుంటున్నారు. సొంత పనిమీద ఇరాన్‌లోని పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతానికి వెళ్ళారు. ఈ సందర్భంలో పాకిస్థాన్ గూఢచారులు ఆయనను అపహరించుకు వెళ్ళారు. ఆయన గూఢచ ర్యం చేస్తున్నారని అభియోగం మోపారు. కానీ పాకిస్థాన్ అతడు కచ్చితంగా గూఢచారి అనే వాదిస్తున్నది. పాకిస్థాన్ చెబుతున్నట్టు కుల్‌భూషణ్ గూఢచారి అయినా కాకున్నా, అతడికి న్యాయబద్ధమైన విచారణను పొందే హక్కు ఉన్నది. కానీ సైనిక న్యాయస్థానం ద్వారా విచారణ జరుపడం వల్ల న్యాయం ఎట్లా లభిస్తుంది? కుల్‌భూషణ్‌కు భారత దౌత్య కార్యాలయాన్ని సంప్రదించే అవకాశం కల్పించకపోవడం ద్వారా అంతర్జాతీయ న్యాయసూత్రాన్ని ఉల్లంఘించిం ది. తాజా తీర్పు నేపథ్యంలో పాకిస్థాన్ పౌర న్యాయస్థానం ద్వారా విచారణ జరుపకతప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. కానీ పాకిస్థాన్ లో ప్రభుత్వాన్నే సైన్యం నడుపుతున్నది. స్వతం త్ర న్యాయవ్యవస్థ లేకుండా అణిచివేసింది. మర ణశిక్ష రద్దయినా కుల్‌భూషణ్‌ను విడుదల చేయ డం అంత సులభం కాదు. ఇప్పటికే పాకిస్థాన్ జైళ్ళలో అనేకమంది భారతీయులు మగ్గుతున్నారు. అందువల్ల ఇటువంటి సమస్యలకు రెండుదేశాల మధ్య సత్సంబంధాలు నెలకొనడం ద్వారానే పరిష్కారం లభిస్తుంది. భారత్, పాకిస్థాన్ చర్చలు విజయవంతంగా సాగుతున్న దశలో కుల్‌భూషణ్ తీర్పు వచ్చింది.

తమ భూభాగం మీదుగా భారత్ విమానాలు ఎగురడానికి పాకిస్థాన్ అనుమతిచ్చింది. ఆ వెంటనే భారత్ కూడా పాకిస్థాన్ విమానాలపై విధించిన నిషేధాన్ని ఎత్తివేసింది. దాదాపు నూటా నలభై రోజుల పాటు సాగిన ఈ నిషేధాల వల్ల రెండు దేశాలకు కోట్లాది రూపాయల మేర నష్టం వాటిల్లిం ది. ఈ ఆంక్షలను ఎత్తివేసుకోవడమే కాకుండా ఇతర రంగాలలోనూ చర్చలు సౌహార్ద్రపూరితంగా సాగుతున్నాయి. కర్తార్‌పూర్ సాహిబ్ గురుద్వారాను సందర్శించడానికి రోజుకు ఐదు వేల మందిని అనుమతించడానికి పాకిస్థాన్ అంగీకరించింది. ఈ మార్గంలో భారత వ్యతిరేక కార్యకలాపాలను సాగనివ్వబోమని కూడా పాకిస్థాన్ హామీ ఇచ్చింది. భారత్ అభ్యంతరాన్ని గౌరవిస్తూ, కర్తార్‌పూర్ ప్రాజెక్టు కమిటీలో ఖలిస్థాన్ అనుకూలుడిని పాకిస్థాన్ తొలిగించింది.

## స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ శింగంపల్లి సన్యాసిదేముడు

నాతవరం : త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని నాతవరం మాజీ ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు పిలుపు నిచ్చారు. గురువారం మర్రిపాలెం గ్రామంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో టీడీపీ విసృత స్థాయిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సన్యాసిదేముడు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో టీడీపీ సత్తా చాటాలన్నారు. అందరూ కలిసికట్టుగా ఉండి ప్రతీ గ్రామంలో టీడీపీ జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, తాండవ రిజర్వాయర్ చైర్మన్ పారుపల్లి కొండబాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### స్వాతంత్ర్యదినోత్సం రాష్ట్ర స్థాయి పండుగ విశాఖజిల్లాలో నిర్వహించనున్నందున

## తగు స్థాయిలో ఏర్పాట్లు గావించాలి : కలెక్టర్ వినయ్‌చంద్



విశాఖపట్నం : స్వాతంత్ర్యదినోత్సం రాష్ట్ర స్థాయి పండుగ విశాఖపట్నం జిల్లాలో నిర్వహించనున్నందున అందుకు తగు స్థాయిలో ఏర్పాట్లు గావించాలని జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. ఈ రోజు ఉదయం కలెక్టరు స్వాతంత్ర్యదినోత్సవం రాష్ట్రస్థాయి పండుగ ఏర్పాట్లు విషయమై స్థానిక ఆంధ్రా యూనివర్సిటి ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ ను జాయింట్ కలెక్టరు ఎల్.శివ శంకర్ మరియు జి.వి.యం.సి.కమీషనరు జి.సృజనతో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, సెక్రటరీలు, పలువురు ప్రముఖులు, పెద్ద ఎత్తున్న ప్రజలు హాజరుకా నున్నందున అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు గావించాలన్నారు. ప్రముఖులకు, వేదికలు, గ్యాలరీలు, మార్చ్ ఫాస్టుకు ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేయు శకటాలు, త్రివర్ణ పతాకం ఏర్పాట్లు, వర్షం పడితే అందుకు అవసరమైన ఏర్పాట్లు, వివిఐపిలు, విఐపిలు, విఐపిల వాహనాల రాకపోకలు, పార్కింగు, టాయిలెట్స్, గ్యాలరీలు సీటింగు తదితర విషయాలన్నిటిని దృష్టిలో వుంచుకొని ఏర్పాట్లు గావించాలన్నారు. ఈ ఉత్సవం సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి అవసరమైన స్థాయిలో ఆడియో ఏర్పాట్లు, మీడియా సీటింగ్ , అవార్డు గ్రహితులకు సీటింగ్ వారి రాకపోకలకు అనువుగా తగు ఏర్పాట్లు గావించాలన్నారు. విశాఖపట్నం రెవెన్యూ డివిజనల్ అఫీసర్ తేజ్ భరత్ , జి.వి.యం.సి. అధికారులు, ప్రొటోకాల్ విభాగపు సిబ్బంది ఏర్పాట్లకు సంబంధించిన ప్రణాళికలను సిద్ధం గావించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఇంజనీర్లు, జి.వి.యం.సి. అధికారులు, రెవెన్యు అధికారులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డులకు నేడు జాబ్‌మేళా

నర్సీపట్నం : ఈ నెల 19న జిఎంఆర్ రక్ష ఆధ్వర్యంలో నర్సీపట్నం పోలీసు మైదానంలో సెక్యూరిటీ గార్డుల కోసం జాబ్‌మేళా ఏర్పాటు చేస్తునట్లు రక్ష ప్రతినిధి హనుమంతరావు తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులై 165 సెంటిమీటర్ల ఎత్తు కలిగిన వారు హాజరు కావచ్చునన్నారు. ఎంపికైన వారికి 35 రోజుల పాటు హిందూపూర్ సమీపంలోని అకాడమీలో 35 రోజుల పాటు ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించి శిక్షణ ఇస్తారన్నారు. అనంతరం ఎయిర్‌పోర్టు లేదా ఎంఎన్‌సి కంపెనీల్లో ఉపాధి చూపుతారన్నారు.

వివరాలకు 9490895407 నంబరుకు సంప్రదించాలని ఆయన సూచించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన అధికారులు



చోడవరం : మండలంలోని రేవళ్ళు గ్రామంలో బుధవారం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడిన యువరైతు జామి పోలినాయుడు కుటుంబాన్ని చోడవరం తహసీల్దారు రవికుమార్, వ్యవసాయశాఖ ఏడిఏ. ఈ .ఆర్.ఎ.శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారిణి సత్యశ్యామల గురువారం పరామర్శించారు. ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని,అధైర్యపడవద్దని బరోసా ఇచ్చారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### మొదటి పేజీ తరువాయి

**ప్రపంచ కుబేరుల జాబితాలో జెఫ్ నం.1**

ఆర్నాల్డ్ 2019లో ఇప్పటి వరకు 39 బిలియన్ డాలర్లు సంపాదించారు. ఈ జాబితాలో పేర్కొన్న టాప్ 500 మంది ధనికుల్లో ఒక ఏడాదిలో అత్యధికంగా సంపాదించిన వారి జాబితాలో ఆర్నాల్ట్ తొలిస్థానంలో నిలిచారు.

మహిళల్లో నాలుగో స్థానం మెకంజీదే..

అమెజాన్ చీఫ్ జెఫ్ బెజోస్‌తో విడాకులు తీసుకుని భరణం పొందిన మెకంజీ ధనిక మహిళల జాబితాలో నాలుగో స్థానంలో నిలిచారు. ఆమె నికర ఆస్తుల విలువ 40.3 బిలియన్ డాలర్లు. మొత్తంగా తీసుకుంటే ఈమె 22వ స్థానంలో ఉన్నారు. ఇక ప్రపంచంలో అత్యంత ధనవంతురాలిగా ఫ్రాంకోయిస్ నిలిచారు.

**భారత కుబేరుడు మళ్లీ ఆయనే..**

రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ భారత్‌లో అత్యంత ధనికుడిగా తన స్థానాన్ని పదిల పరుచుకున్నారు. ఆయన ఆస్తుల విలువ 51.8 బిలియన్ డాలర్లు. ప్రపంచ వ్యాప్తంగా 13 వస్థానంలో నిలిచారు. అంబానీ తర్వాత స్థానంలో విప్రో అధినేత అజీమ్ ప్రేమ్‌జీ 20.5 బిలియన్ డాలర్లతో రెండో స్థానంలో నిలిచారు. ప్రపంచ వ్యాప్తంగా ఈయన 48వ ర్యాంకును కైవసం చేసుకున్నారు. హెచ్‌సీఎల్ టెక్ శివ నాడార్ 92 స్థానంలో, కొటాక్ మహీంద్రా ఎండీ ఉదయ్ కొటాక్ 96స్థానంలో నిలిచారు.

*అయోధ్యపై మరికొద్దిరోజులు మధ్యవర్తిత్వమే*

సామరస్యపూర్వకంగా సమస్యను పరిష్కరించడానికి అవకాశముంటే సూచించాలని ఈ ఏడాది మార్చి 8న సుప్రీంకోర్టు ముగ్గురు సభ్యులతో కమిటీని నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ జడ్జి ఎఫ్.ఎం.ఖలీఫుల్లా, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు శ్రీశ్రీ రవిశంకర్, ప్రముఖ సీనియర్ న్యాయవాది శ్రీరామ్ పంచు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. అయితే మధ్యవర్తిత్వ ప్రక్రియలో పురోగతి చోటుచేసుకోవడం లేదని, దాన్ని రద్దు చేసి న్యాయస్థానమే విచారణ జరపాలని కోరుతూ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది.

ఈ పిటిషన్‌పై జులై 11న విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ రంజన్ గొగొయి నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం.. మధ్యవర్తిత్వ ప్రక్రియలో ఇప్పటి వరకు చోటుచేసుకున్న పురోగతిని తెలియజేస్తూ ఈ నెల 18లోగా తమకు నివేదిక సమర్పించాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాల నేపథ్యంలో మధ్యవర్తిత్వ కమిటీ నేడు నివేదిక సమర్పించింది. దీన్ని పరిశీలించిన ధర్మాసనం.. పై విధంగా తీర్పు వెల్లడించింది.

**నేనూ వైఎస్ఆర్ ఆప్తమిత్రులం : చంద్రబాబు**

లేదని అన్నారు. శాసనసభలో ప్రజా వేదిక కూల్చివేత అంశంపై చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలోని ఇతర అక్రమ కట్టడాలు, రహదారులపై అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన విగ్రహాల కూల్చివేత పై కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. ఈ అంశంపై సభలో దుమారం రేగింది. అంబేద్కర్ విగ్రహాల కూల్చి వేయాలని ప్రతిపక్షనేత వ్యాఖ్యానిస్తున్నారంటూ అధికార పార్టీకి చెందిన దళిత ఎమ్మెల్యేలు శాసనసభలో ఆందోళన చేశారు. ఓ దశలో పోడియం వద్దకు వెళ్లేందుకూ ప్రయత్నించారు. ఈ అంశంపై కొద్దిసేపు శాసనసభలో గందర గోళం నెలకొంది. స్పీకర్ తమ్మినేని కల్పించుకొని పరిస్థితిని చక్కదిద్దారు.

## వైసీపీ దౌర్జాన్యాలపై బాబుకు ఫిర్యాదు



అనకాపల్లి : వైఎస్ ఆర్ కాంగ్రెస్‌పార్టీ దౌర్యన్యాలపై రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు దృష్టకి శాసన మండలి సభ్యుడు బుద్ధ నాగజగదీష్ తీసుకువెళ్లారు. శాసన మండలి ఆవరణలో చంద్రబాబును నాగజగదీష్ కలిసి జిల్లాలో వైసీపీ పాల్పడుతున్న దౌర్యన్యాలు బెదిరింపులను పేపర్ క్లిప్పింగ్‌లతో సహా ఆయనకు వివరించారు. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ శాసన మండలిలో ఈ అంశాన్ని ప్రస్తావించాలని సూచించారు.

### ప్రమాదాల నివారణపై అవగాహనా కార్యక్రమాలు: ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి



విజయనగరం : పట్టణంలో స్టూడెంటు పోలీసు క్యాడెట్ విద్యార్థులు ప్రజలకు రోడ్డు భద్రతా నియమాలు, హెల్మెట్‌ను ధరించాలని కోరుతూ గురువారం ప్రదర్శనలు నిర్వహించారు. జిల్లా ఎస్పీబి. రాజకుమారి ఆదేశాలతో ఎస్.పి.సి. నోడల్ అధికారి మరియు ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి ఆధ్వర్యంలో జన్నవలస జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన స్టూడెంటు పోలీసు క్యాడెట్ విద్యార్థులు పట్టణంలోని రాజీవ్ జం॥ (ఎత్తు బ్రిడ్జి),అంబేద్కర్ జం॥ మరియు కలెక్టరాఫీసు జం॥లలో ప్రదర్శనలు నిర్వహించి, వాహనదారులకు రహదారి భద్రతా నియమాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి మాట్లాడుతూ ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ ధారణ గురించి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇటీవల కాలంలో హెల్మెట్‌లు ధరించక పోవడం వలన స్వల్ప గాయాలతో బయడపడాల్సిన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. వాహనదారులంతా హెల్మెట్‌లు ధరించే విధంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు.

## నేడు ఆచార్య ప్రసాద రెడ్డి పదవీ బాధ్యతల స్వీకరణ



### మధ్యాహ్నం 1.20 గంటలకు బాధ్యతల స్వీకరణ

ఆంధ్రా యూనివర్శిటీ : కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ఆచార్యులు పి.వి.జి.డి ప్రసాదరెడ్డి శుక్రవారం మద్యాహ్నం 1.20 గంటలకు ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతిగా అదనపు బాధ్యతలను చేపట్టనున్నారు. ఆచార్య ప్రసాద రెడ్డికి ఏయూ బాధ్యతలు అప్పగిస్తూ రెండు రోజుల క్రితం రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. అధికారికంగా ఆచార్య ప్రసాదరెడ్డి నేడు పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. గతంలో ఆయన వర్సిటీ రిజిస్ట్రార్‌గా, రెక్టార్‌గా సమర్ధవంతమైన సేవలను అందించారు. ఆచార్య ప్రసాదరెడ్డిని గురువారం పలువురు నగరవాసులు అభినందించారు. ప్రోస్పెక్టా టెక్నాలజీజ్ సిఈఓ పంతుల సుధాకర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోటనగేష్,వుడా మాజీ చైర్మన్ రాజు, మాజీ కార్పొరేటర్లు కంపా హనోక్, మెల్లి అప్పల రాజు, రమణి, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్ కుమార్, కోలా గురువులు, చొక్కాకుల వెంకట రావు, రవిరాజు తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు.

ఆచార్య ప్రసాద రెడ్డి... : ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఆచార్యునిగా, పరిపాలనా దక్షునిగా, కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిపుణుడిగా సుపరిచితులు. ఆయన ఏయూ కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా 1987లో పదవీ బాధ్యతలను చేపట్టి సీనియర్ ప్రొఫెసర్‌గా నేడు సేవలు అందిస్తున్నారు. గతంలో ఆచార్య ప్రసాద రెడ్డి 2008-2011 వరకు రిజిస్ట్రార్‌గా, 2011-2012 వరకు వర్సిటీ రెక్టార్‌గా, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతిగా, వర్సిటీలో పలు పరిపాలనా పరమైన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించారు.

స్ఫూర్తిదాయక ఆచార్యులు.... : ఆచార్య ప్రసాదరెడ్డి వేలాది మంది విద్యార్థులను మలచిన స్ఫూర్తిదాయక ఆచార్యునిగా పేరుగాంచారు. ఆయన 32 సంవత్సరాలుగా బోధన వృత్తిలో కొనసాగుతున్నారు. ఆచార్య ప్రసాద రెడ్డి పర్యవేక్షణలో 41 మంది డాక్టరేట్‌లు అందుకున్నారు. ఆయన 180కిపైగా పరిశోధన పత్రాలను జాతీ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించారు.ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డేటా సైన్స్ రంగాలలో అత్యంత ప్రముఖ పరిశోధకుల్లో ఆయన ఒకరుగా నిలచారు.

ఉత్తమ ఆచార్యుడు... : ఆచార్య ప్రసాద రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నుంచి 2011 సంవత్సరలో ఉత్తమ ఆచార్యునిగా అవార్డును స్వీకరించారు. ఆచార్య ప్రసాదరెడ్డి బోధన, పరిశోధన రంగాలతో పాటు పరిపాలనా రంగంలో సైతం తనదైన సమర్ధతను ఆయన చాటుకున్నారు. వర్సిటీ రిజిస్ట్రార్, రెక్టార్‌గా పదవులను పూర్తిచేసిన అనంతరం, విభాగాధిపతిగా కొనసాగడం ఆయన ప్రత్యేకత. నిత్యం బోధన చేస్తూ విద్యార్థులకు మార్గదర్శకం చేస్తూ పూర్తిస్థాయిలో ఉపాదిని కల్పించే దిశగా కృషి చేశారు.

## హెరిటేజ్ పాడిరైతులకు ఏరువాక బోనస్



### డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు

అచ్యుతాపురం : పాడిరైతుల సంక్షేమమే లక్ష్యంగా హెరిటేజ్ డెయిరీ పనిచేస్తుందని అచ్యుతాపురం శాఖ హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. గురువారం మండలంలో నాయనమ్మపాలెం గ్రామంలో హెరిటేజ్ పాడిరైతులు 69 మందికి ఏరువాక బోనస్ 4 .25 లక్షల రూ.లను ఆయన చేతులు మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతుల పిల్ల లకు ఉపకారవేతనాలు, ఎటు వంటి ప్రీమియమ్ చెల్లించ కుండానే బీమాసౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్య క్రమంలో ఆర్ ప్రసాద్, ఆర్.అప్పల నాయుడు, శ్రీనివాస్, రమేష్, నాగేశ్వరరావు, శివాజి తది తరులు ఉన్నారు.



**బాలికలహైస్కూల్ కికలర్ ప్రింటర్ వితరణ**

**పరవాడ:మండలకేంద్రమైన పరవాడలో బాలికలఉన్నతపాఠశాలకు పరవాడకు చెందిన తెలుగుదేశంపార్టినాయకులు చుక్కసన్యాశిరావు పదివేలు రూపాయాలు వెచ్చించికొన్న కలర్ ప్రింటర్ ను గురువారము స్కూల్ ప్రదానోపాద్యాయులు పి.వి.యస్ .అర్ కుమారికి అందజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది సత్యవతి, దుర్గాభవాని, రాజేశ్వరిదేవి, పైలకృష్ణ పాల్గొన్నారు.**

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# రక్త సంబంధాలు నాటకం (పోస్టర్) గోడపత్రిక ఆవిష్కరణ

విశాఖనగరం : రంగసాయి నాటక సంఘం 9వ వార్షికోత్సవం సందర్భంగా ఆగస్టు 1వతేదీన గురువారం సాయంత్రం 6.30 ని॥లకు విశాఖ కళాభారతి ఎసి ఆడిటోరియం నందు కళాంజలి (హైదరాబాద్) వారిచే రక్తసంబంధాలు నాటకాన్ని ప్రదర్శించ నున్నారు. ఈ నాటకానికి దర్శకులు కొల్లా రాధాకృష్ణ, రచన కంచర్ల సూర్యప్రకాశరావు, దీనికి సంబంధించిన గోడపత్రికను వివెంఆర్‌డివి ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం రంగసాయి సభ్యులను, వ్యవస్థాపక అధ్యక్షులు బాదంగీర్ సాయిని అభినందించార. సంస్థ వ్యవస్థాపకులు బాదంగీర్ సాయి మాట్లాడుతూ రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాలలో ఎన్నో ప్రదర్శనలు వేసి ప్రముఖుల ప్రశంసలు పొందిన రక్తసంబంధాలు నాటకానికి ఏ విధమైన ప్రవేశ రుసుము లేదని, అందరూ ఆహ్వానితులేనని తెలియజేశారు. ఈ



గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఎన్ఎన్ఆర్.చినబాబు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్ర విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా నియమితులైన ఆచార్య బి.వి.జి.డి ప్రసాద్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛన్నిచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్న రాష్ట్ర వైఎస్ఆర్ సిపి కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు మరియు అంతకాపల్లి సర్పంచ్ చొక్కాకుల గోవింద్.

# స్థానిక పోరుకు సన్నాహాలు

పెద్దాపురం : త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపధ్యంలో పంచాయితీలలో ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచడం జరిగిందని, అసెంబ్లీ ఎన్నికలకు అమలు చేసిన ఓటర్ల జాబితానే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు కూడా అమలు అవుతాయని ఎంపీడీవో అచ్చిరెడ్డి రమణారెడ్డి తెలిపారు. జాబితాలను ఆయా గ్రామాలలో గల పంచాయితీలు, రామాలయాలు వద్ద అందుబాటులో వుంచినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఓటర్ల చేర్పులు, మార్పులు వుంటాయని, ఓటర్లు తమ ఓట్లును పరిశీలించుకొనేందుకు గ్రామ ప్రజలకు అందుబాటులో జాబితా వుంచబడినదని రమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డీ ఉమామహేశ్వరి, సూపరింటెండెంట్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

### డ్రాయింగ్ కాంపిటేషన్‌లో

# విజేతలకు బహుమతి ప్రధానం



సింహాచలం : 72 వ వార్డు పరిధి సింహాచలం దేవస్థానం సంస్కృత పాఠశాలలో ఇటీవల అడివివరం శాఖా గ్రంధాలయం ఆధ్వర్యంలో 24వ జాతీయ రీడింగ్ మిషన్ వారు కేరళ గ్రంధాలయ పితామహ మరియు అక్షరాస్యత ఉద్యమనేత శ్రీ పినన్ పనిక్కెర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించగా డ్రాయింగ్ కాంపిటేషన్ లో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు గ్రంధాలయ అధికారి పివీఎన్.రాజు ఆధ్వర్యంలో సంస్కృత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మయ్య చేతులుమీదగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవితేజ ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మంచినీటి సరఫరా పథకంపై అవగాహన సదస్సు



కంచరపాలెం : గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఏడిబి బ్యాంకు నిధులతో సంయుక్తంగా ప్రారంభించిన 24ఇ 7 మంచినీటి సరఫరా పథకంపై గాంధీ నగర్ వద్ద గురువారం ఉదయం అవగాహన సదస్సు కార్యక్రమాన్ని జీవీఎంసీ సిబ్బంది మరియు ఎన్‌సీసి కంపెనీ యాజమాన్యం సంయుక్త ఆధ్వర్యములో నిర్వహించారు. జోన్ 4 పరిధి స్థానిక జీవీఎంసీ 39 వార్డ్ మాధవస్వామి సామాజిక భవనంలో జరిగిన కార్య క్రమములో పలురు మహిళలకు స్థానికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఎన్ సిసి కంపెనీ మేనేజర్ బొల్లం శ్రీనివాస రావు ఈ సందర్భముగా మాట్లాడారు .ఆసియా అభివృద్ధి బ్యాంకు నిధులతో నగరంలో ఈ పథకం కింద జీవీఎంసీ ఎన్ సి సి సంస్థ నిర్మిస్తున్న పైపులైను పనులను వివరించారు ఈ ప్రాజెక్టు పూర్తయితే నగర ప్రజలకు 24 గంటలు పాటు మంచినీరు చేరువలో ఉంటుందన్నారు ప్రాజెక్టు నిర్మాణ సమయంలో పాఠశాలల విద్యార్థులకు, పాదచారులకు ఉద్యోగులకు ,ఎటువంటి అంతరాయమూ ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నట్లు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సామాజిక భద్రత అవగాహన బృందాన్ని ఎన్‌సిసి లిమిటెడ్ వార్డులో ప్రతి ప్రాంతంలోనే ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

సంస్థ చేసే పనుల సమయంలో ప్రజలు పూర్తిగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రములో స్థానిక మహిళలు సాయమ్మ, ఎస్ రత్నకుమారి, బి గాయత్రీ, ఎన్ తరంగిణి, ఎస్ అమ్మాజీ స్థానికులు పాల్గొన్నారు.

# ఆదాయ మార్గాలను పెంచడమే లక్ష్యం

**మెప్మా పథక సంచాలకులు యం.కిరణ్ కుమార్**

శ్రీకాకుళం : జిల్లాలో మెప్మా పరిధిలో నైపుణ్యం లేని, నైపుణ్యం తక్కువగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులను గుర్తించి, వారికి తగిన శిక్షణ ఇచ్చి ఆదాయ మార్గాలను పెంచేందుకు కృషి చేస్తున్నట్లు మెప్మా పథక సంచాలకులు యం.కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనను విడుదల చేసారు. జిల్లాలో మెప్మా పరిధిలో గల నిరుద్యోగ యువతీ యువకుల ఆదాయ మార్గాల పెంపులో భాగంగా నిరుద్యోగ యువతకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జనరల్ ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్ అండ్ సానిటరీ, ఏ.సి, టువీలర్, ఫోర్ వీలర్ మెకానిజం, డ్రైవాల్స్ అండ్ ఫాల్ సీలింగ్ , హాస్పిటాలిటీ మేనేజ్ మెంట్, కంప్యూటర్ టాలీ, డి.టి.పి, వెబ్ డిజైనింగ్, హార్డ్ వేర్ సర్వీసింగ్, బి.పి.ఓ నాన్ వాయిస్ వంటి 12 కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. శిక్షణా కాలంలో ఉచిత వసతి మరియు భోజన సదుపాయంతో పాటు ప్రతీరోజూ ఉదయం యోగాపై శిక్షణ కూడా ఉంటుందని పేర్కొన్నారు. ఇందుకు మెప్మా పరిధిలోని ఒక్కో కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రతీ కోర్సుకు కనీసం ఇద్దరు వంతున నైపుణ్యం లేని, నైపుణ్యం తక్కువగా ఉన్న నిరుద్యోగులను గుర్తించాలని అన్నారు. గుర్తించిన యువతకు శిక్షణ నిమిత్తం నైపుణ్య శిక్షణ కేంద్రాలకు పంపే బాధ్యతను సంబంధిత కమ్యూనిటీ ఆర్గనైజర్లే తీసుకుంటారని స్పష్టం చేసారు. ప్రతీ కమ్యూనిటీ ఆర్గనైజర్ శిక్షణ కొరకు http://apmepma.gov.in/ mepma వెబ్ సైట్ నందు కమ్యూనిటీ ఆర్గనైజర్ లాగిన్ లో స్టూడెంట్ రిజిస్ట్రేషన్ నందు నమోదు చేయాల్సి ఉందన్నారు. 2019-20 ఆర్థిక సం.రంనకు గాను విజయవాడ పరిధిలో ఇచ్చే రెసిడెన్షియల్ శిక్షణకు జూలై 30లోగా వివరాలను పంపించాలని చెప్పారు. గుర్తించిన యువతీ యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చి శిక్షణ వలన పొందే ప్రయోజనాలను ఇతరులకు తెలియజేయడం ద్వారా మరింత మంది ఉపాధిని పొంది, వారి ఆదాయాన్ని పెంపొందిం చుకోవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## మరిడమ్మ ఆలయంలో

# చండీహోమం

పెద్దాపురం : ఆషాడ మాసం గురుపౌర్ణమి సందర్భంగా స్థానిక మరిడమ్మ అమ్మవారి ఆలయంలో చండీ హోమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ చింతపల్లి బ్రహ్మాజీ, అసిస్టెంటు కమిషనర్ విజయలక్ష్మిలు ఆధ్వర్యంలో వేద పండితులు 700 శ్లోకాలతో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. హోమం అనంతరం భక్తులు అమ్మవారిని సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం శాస్త్రీ, శర్మ, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### అంతర్జాతీయ వేదికపై

# విశాఖ విద్యార్థుల కీర్తి ప్రతిష్టలు

**విశాఖ నుంచి వెళ్లిన రెండు జట్లుకు అవార్డుల పంట**



విశాఖపట్నం : అంతర్జాతీయ వేదికపై విశాఖ విద్యార్థులు కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపచేశారు. లండన్‌లో జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో విశాఖ విద్యార్థులు ఐదు అవార్డులు కైవసం చేసుకొని రికార్డులు నెలకొల్పారు. వీరంతా కోడింగ్ ఫర్ కిడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో శిక్షణ పొందారు. వీజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో సంస్థ వ్యవస్థాపకులు శిల్పా సీతం రాజు, శిల్పా మన్నేంపల్లిలు మాట్లాడుతూ బ్రిటిష్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ యువతలో సాంకేతిక అభిరుచిని ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా వేసవిలో విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహిస్తుందన్నారు. ఈ పోటీల్లో 33 దేశాల నుంచి 30వేల జట్లు పోటీపడగా 18 దేశాల నుంచి కేవలం 45 జట్లు ను ఫైనల్స్‌కు ఎంపిక చేశారని వివరించారు. ఈ 45 జట్లులో 3 జట్ల మాత్రమే బారతదేశం నుంచి ఫైనల్స్ లో పోటీ పడడానికి ఎంపిక చేశారని ఫైనల్స్‌లో పోటీపడిన అ రెండు జట్లు విశాఖకు చెందినవి కావడం గర్వకారణం అన్నారు. బిఇఇఎ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అంతర్జాతీయ స్థాయి పోటీలు గ్రాండ్ ఫైనల్స్‌లో లండన్‌లో రాయల్ ఎయిర్ పోర్స్ మ్యూజియంలో నిర్వహించారన్నారు. విశాఖ చెందిన ఇమేజిటర్స్ జట్టు 9 సంవత్సరాల నుంచి 11 సంవత్సరాల ( శపిల్ మద్దిల, మహ్మద్ రయజ్, అర్ణవ్ రెడ్డి నేర్ల విభాగంలో ఛాంపియన్ అవార్డు, ఉత్తమ ప్రదర్శన అవార్డు అందుకున్నారని చెప్పారు. ఎంఐ15 జట్టు 14 సంవత్సరాల నుంచి 17 సంవత్సరాల (శ్రీయ అల్లాడ, స్మయన్‌తేజ్, వంకాలయపాటి, శ్రీహర్ష సరస్వతుల, జహ్నవిమొవ్వ) విభాగంలో సెకండ్ రన్నర్ అఫ్ అవార్డును సాధించిందన్నారు.

# ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు, ఒక లారీ సీజ్

చోడవరం: చోడవరం -అనకాపల్లి ప్రధాన రహదారి వెంకన్న పాలెం వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు, ఒక ఇసుక లారీని గురువారం పట్టుకున్నట్లు ఎస్.ఐ, ఎస్.ఎ.మునాఫ్ తెలిపారు. ఇసుక తరలింపుకు సంబంధించి వాహనదారుల వద్ద ఎలాంటి ధృవీకరణ పత్రాలు లేకపోవడంతో వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు.

# వైకుంఠ నారాయణునికి ప్రత్యేక పూజలు



విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామ నారాయణంలో శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ నారాయణునికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు గావించారు. శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం దేవాలయం ప్రధాన అర్చకులు చాణక్య ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ వైకుంఠనారాయణునికి స్నపనము, అర్చన, పంచామృతాభిషేకాలు చేసారు. ఈ ఉత్సవంలో ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, చంద్రకళ, సిఇఓ టిఎల్ఎన్ మూర్తి, పరిపాలనాధికారి ఉమా మహేశ్వరరావు, శ్రీనివాసరాజు, ఎం వి రమణ, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంత్రిమోపిదేవిని కలిసిన పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్



పరవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో రాష్ట్ర మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖా మంత్రి వర్యులు మరియు విశాఖపట్నం ఇంచార్జి మంత్రివర్యులు మోపిదేవి వెంకట రమణను పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజు సారద్యంలో వైయస్సార్సీపి రాష్ట్ర సి.ఇ.సి.సభ్యులు పైల శ్రీనివాసరావు, వైయస్సా ర్సీపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు ,పరవాడ మండల పార్టీ అధ్యక్షుడు సిరపురపు అప్పలనాయుడు, జాతీయ ఆహార భద్రత సలహామండలి సభ్యులు పి.యస్ .రాజు తథితర్లు మర్యాదపూర్వకంగా కలిసి హర్దికశుభాకాంక్షలు తెలిపారు. అనంతరము అదీప్ రాజ్ మాట్లడుతూ పెందుర్తి నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహయసహకారాలు అందజేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీఎంపిటిసి సభ్యులు కూంద్రపు సీతారామయ్య, రొంగలి అప్పలనాయుడు మరియు వైసీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై పశువులు కట్టవద్దు: కమిషనర్ హెచ్చరిక

విజయనగరం : నగరంలో ప్రతీ ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ కార్పొరేషన్‌కు సహకరించాలని కమిషనర్ ఎస్.ఎస్.వర్మ అన్నారు. రోజువారి తనిఖీల్లో భాగంగా గురువారం పలు వార్డుల్లో జరుగుతున్న పారిశుధ్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. ప్రతీరోజు ఇంటింటికి వచ్చి పారిశుధ్ధ్య సిబ్బంది చెత్త సేకరిస్తున్నారో లేదో అని ఆరా తీశారు. రోడ్లపై, ఇళ్ల మధ్యలో పశువులను కట్టవద్దని సూచించారు. ఇళ్ల మధ్యలో, రోడ్లపై పశువులు కట్టడంతో ఆ ప్రాంతాలు అపరిశుభ్రంగా తయారవుతున్నాయన్నారు.

# దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం నూతన రిజిస్టర్‌గా సి.హెచ్.ఎన్.వి. మాణిక్యాలరావు బాధ్యతలు స్వీకరణ



సబ్బవరం : సబ్బవరం మండలం లోని గొటివాడ దరి ఉన్న దామోదరం సంజీవయ్య జాతీయ నాయ విశ్వవిద్యాలయం నూతన రిజిస్టర్ గా డాక్టర్ సిహెచ్. ఎన్.వి మాణిక్యాలరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు విశ్వ విద్యాలయం ఛాన్సలర్ మరియు ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి 2019 సంవత్సరం జూన్ 7వ తేదీన ఆదేశాలు జారీ చేశారు. నూతన రిజిస్టరు మాణిక్యాలరావు నాయి విద్యలో 31 సంవత్సరాలు అనుభవం ఉంది ఇదివరకు ఔరంగబాద్ లో మాణిక్ చంద్ పహడ్ లా కళాశాలలో ప్రిన్సిపాల్గా పని చేశారు విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయం లో ఎల్ ఎల్ ఎం మరియు పి హెచ్ డీ పనిచేసి బదిలీ గా ఇక్కడ వర్సిటీ కి వచ్చారు ఈ సందర్భంగా నాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి వీ సి ఎస్ సూర్యప్రకాశరావు సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి అభినందించారు.

### భూగర్భ జలాల పరిరక్షణకు

# ఇంకుడు గుంతలే ఏకైక మార్గం

**జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్**



విజయనగరం : భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతలే ఏకైక మార్గమని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ అన్నారు. గురువారం పి.ఎస్.ఆర్.కాలనీలో వాననీటి సంరక్షణకు ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతను జిల్లా కలెక్టర్ డా.ఎం.హరి జవహర్‌లాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు వృధా కాకుండా భూమిలో ఇంకిపోయే విధంగా ప్రతీ ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం నీటి ఎద్దడితో అల్లాడుతూ వున్న దృశ్యాలు నిత్యం పత్రికల్లో చూస్తున్నామని, అలాంటి పరిస్థితులు భవిష్యత్‌లో విజయ నగరంలో రాకూడదనే ఇంకుడు గుంతల కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. పొడవు, వెడల్పు తక్కువగా వున్నా, లోతు 10 మీటర్లు ఉండేటట్లు గుంతలు తీయాలని సూచించారు.

# ప్రారంభోత్సవ దిశగా పశు వైద్య కళాశాల : జిల్లా కలెక్టర్ హరి జవహర్‌లాల్



విజయనగరం: ఈ విద్యా సంవత్సరం నుండి జిల్లాలోని గరివిడి పశువైద్య కళాశాలలో తరగతులు ప్రారంభమౌతాయని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం గరివిడి వైద్యశాల పనులను పర్యవేక్షించారు. కేంద్రం నుంచి అనుమతి రావలసి ఉందని అయితే కేంద్ర అధికారుల బృందం పదిరోజుల్లో సందర్శించేందుకు రావచ్చని అన్నారు. వెటర్నరీ కౌన్సిల్ ఇండియా నుండి అనుమతులు రావాలని అయితే పూర్తి స్థాయి కొత్తవర్గం లేనందున అధికారుల సలహాబృందం ఏర్పాటుచేసే అవకాశం ఉందని తెలిపారు. మొదటికౌన్సిల్‌కు నాటికి కళాశాల పేరు కౌన్సిలింగ్‌లో లేకపోవచ్చని అయినా మూడవ కౌన్సిలింగ్‌కు సిద్ధమౌతుందని అన్నారు. ఎంసెట్ ద్వారా ప్రవేశాలు కల్పించాల్సి ఉందని, మొదటి ఏడాది 60 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తుందని, గరిష్టంగా 220 మందికి అవకాశం ఉంటుందని అన్నారు. 200 ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా నిర్మితమవుతున్న ఈ కళాశాల పరిశీలించి కళాశాల అసోసియేట్ డి.ఎన్. జి వెంకటనాయుడు, ఇంజినీర్లతో మాట్లాడారు. 81.72కోట్లు దీనికోసం రాష్ట్రప్రభుత్వం నిధులు మంజూరుచేసిందని తెలిపారు. హయగ్రీవ ఇన్ ఫ్రాటెక్ ప్రాజక్ట్ సంస్థ 59.65 కోట్లుతో నిర్మాణానికి ఒప్పందం కుదుర్చుకుందని పోలీస్ హౌసింగ్ కార్పరేషన్ నిర్మాణపర్యవేక్షణలో పనులు అవుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది ఆగష్టు నాటికి బాలుర, బాలికల వసతి గృహాలు రెండు అంతస్థులు పూర్తిచేస్తారని, పరిపాలన భవనం, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం డిసెంబర్ నాటికి పూర్తికాగలదని అన్నారు.

# ఉద్యోగుల బదిలీలు

విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులను అన్ని శాఖలలో సాధారణబదిలీలు నియామావళి అనుసారం జి.ఓ.నెంబరు 140, ఈనెల 10వతేదీ ప్రకారం రవాణా శాఖలో ఉప రవాణా కమిషనర్ ఎస్.వెంకటేశ్వర రావు, విశాఖపట్నం నుండి విజయవాడ కృష్ణ జిల్లాకు బదిలీ చేయడం జరిగినది. జి.సి.రాజారత్నం గుంటూరు, ఉప రవణా కమిషనర్ గురువారం విశాఖపట్నం జిల్లా ఉపరవాణా కమిషనరుగా భాధ్యతలను స్వీకరించడం జరిగినది.



మెగా రక్తదాన శిభిరాన్ని ప్రారంభిస్తున్న బోకం శ్రీనివాస్ మాతృమూర్తి బోకం నారాయణమ్మ

# మా మార్గదర్శి (బోకం శ్రీనివాస్) పుట్టినరోజు
# మాకు పండగ రోజు

- స్వచ్ఛందంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీనివాస్ యూత్
- మెగా రక్తదాన శిబిరంలో 100 మంది యువత పాల్గొన్నారు
- వేడుకలకు హాజరుకానున్న వ్యాపార, రాజకీయ, సినీ ప్రముఖులు
- పుట్టినరోజు వేడుకలకు భారీ ఏర్పాట్లు

సబ్బవరం : ప్రముఖ పారిశ్రామికవేత్త, సంఘ సేవకుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యస్.కోట మాజీ సమన్వయకర్త, సీనియర్ నాయకుడు బోకం శ్రీనివాస్(నెం.9 శ్రీనివాస్) జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖ రూరల్ సబ్బవరం మండలం తవ్వవానిపాలెంలో బోకం శ్రీనివాస్ యూత్ సభ్యులు, అభిమానులు పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం స్థానిక బోకం శ్రీనివాస్ నివాస ప్రాంగణంలో మెగా రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిభిరం జనరేషన్ యువ స్వచ్ఛంధ సేవా సంస్థ మరియు రోటరీ బ్లడ్ బ్యాంక్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ రక్తదాన శిభిరాన్ని బోకం శ్రీనివాస్ తల్లిదండ్రులు బోకం అప్పలనాయుడు (సర్పంచ్) నారాయణమ్మ దంపతులచేత ప్రారంభించారు. ఈ రక్తదాన శిభిరంలో సుమారు 100 మంది యువకులు, శ్రీనివాస్ యూత్ సభ్యులు, అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బోకం బాలు, డెక్క పవన్, బోకం శ్రీను, డెక్క భార్గవ్, డెక్క రమేష్, మోహన్, సతీష్, సురేంద్ర, మరియు అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

**మా మార్గదర్శి పుట్టినరోజు మాకు పండగ రోజు**

బోకం శ్రీనివాస్ ఈ పేరు వింటే ఆపదలో ఉన్న వారికి సహాయం, యువతకు ఉపాధి అవకాశాలు.. ఎందరికో ప్రేరణ అయినట్టు వంటి బోకం శ్రీనవాస్ ఒక మారుమూల గ్రామంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి అంచెంచెలుగా ఎదుగుతూ ప్రపంచ స్థాయి నాణ్యత ప్రమాణాలతో తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించి ఎందరో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే వ్యక్తిగా బోకం శ్రీనివాస్‌కు గుర్తింపు. అటు ఆధ్యాత్మిక చింతనలోను ఇటు రాజకీయ ప్రస్థానంలోను ఆయనకు ఆయనే సాటి. బోకం శ్రీనివాస్ పుట్టినరోజు నాడు ఆయన అభిమానులు యూత్ సభ్యులు స్వచ్ఛందంగా పలు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తూన్నారు. ఇందులో భాగంగా ఆపదలో ఉన్న వారికి చేయూతనివ్వడం ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేయడం, అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహించి ఎందరో పేదలకు ఆకలి తీర్చినవారువుతన్నారు.



రక్తదానంలో పాల్గొన్న శ్రీనివాస్ యూత్ సభ్యులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న సర్పంచ్ బోకం అప్పలనాయుడు, నారాయణమ్మ దంపతులు

**పుట్టినరోజు వేడుకలకు భారీ ఏర్పాట్లు**





తమ అభిమాన నాయకుడు బోకం శ్రీనివాస్ పుట్టినరోజు పురస్కరించుకొని బోకం శ్రీనివాస్ యూత్ సభ్యులైన బోకం బాలు, పవన్ డెక్క ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పుట్టినరోజు వేడుకలకు బోకం శ్రీనివాస్ అభిమానులు, పార్టీ ముఖ్య నాయకులతో పాటు వివిధ రంగాలకు చెందిన అధికారులు, అనాధికారులు, రాజకీయ సినీ ప్రముఖులు హాజరవుతున్న సందర్భంగా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలల్లో భాగంగా ప్రముఖ సినీ గాయనీ మంగ్లీ, యాంకర్ విష్ణుప్రియ (పోవే పోరా) , ప్రత్యేక ఆకర్షణగా హాజరవుతున్నట్లు శ్రీనివాస్ యూత్ సభ్యులు తెలియజేశారు.

## ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారంలో 'రిసెప్షనిస్టు'లదే క్రియాశీలక పాత్ర

విజయనగరం: జిల్లా పోలీసుశాఖలో వివిధ పోలీసు స్టేషనుల్లో పనిచేస్తూ, రిసెప్షనిస్టులగా వ్యవహరిస్తున్న మహిళా పోలీసులు, మహిళా హెూంగార్డులు మరియు కానిస్టేబుళ్ళుకు ఒక్క రోజు 'ఓరియంటేషన్ తరగతులను' జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ బి. రాజకుమారినిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.రాజకుమారి మాట్లాడుతూప్రతీ పోలీసు స్టేషనులో రిసెప్షనిస్టుగా బాధ్యతలు నిర్వహించే పోలీసులు ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించుటలో క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు.




## ఇంటింటి చెత్త సేకరణ ప్రక్రియపై స్కానింగ్ : కమిషనర్ ఎస్.ఎస్.వర్మ

విజయనగరం : నగరంలో చెత్త సేకరణ ప్రక్రియ పారదర్శకత తెలుసుకునేందుకు ప్రతీ ఇంటికి ఉన్న ఆర్ఎఫ్ఐడి ట్యాగ్ ద్వారా స్కానింగ్ చేస్తూ ప్రక్రియను వేగవంతం చేయడంపై శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మేస్త్రీలు దృష్టిసారించాలని కమిషనర్ ఎస్.ఎస్.వర్మ అన్నారు. గురువారం ఆయన చాంబర్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మేస్త్రీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్యం మెరుగు పరచడానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ప్రతీ ఇంటి నుండి తడి, పొడి చెత్తలను వేర్వేరుగా తీసుకోవాలని సూచించారు. అలాగే జీవో 279 ప్రకారం మైక్రో పాకెట్ల వారీగా ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను తప్పక నడుచుకోవాలని ఏజెన్సీ ప్రతినిధులకు తెలియజేశారు. సమావేశంలోవెంకటరమణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లు కు అన్యాయం జగకుండా చూస్తా

### - ఉత్తర నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త కె.కె.రాజు



విశాఖసిటీ : రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ వాలేంటర్ మరియు నగరంలో వార్డ్ వాలేంటర్ ల వ్యవస్థ ను ప్రవేశపెట్టి వారి ద్వారా రేషన్ ను ప్రజల ఇంటికే పంపిస్తామని ప్రకటించటంతో ప్రస్తుతం ఉన్న రేషన్ డీలర్లు భవిష్యత్ అయోమయంలో ఉందని మాకు న్యాయం జరిగేలా చూడాలని రేషన్ డీలర్ల ప్రతినిధులు గురువారం ఉత్తర నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త కె కె రాజు ను సీతమ్మదార లో గల పార్టీ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా కె.కె. రాజు మాట్లాడుతూ ఈ విషయం పై ముఖ్యమంత్రి గారితో మాట్లాడి అందరికి న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టి రాజు, సెక్రటరీ తిరుపతి రావు తో పాటు 14 వార్డు వై కా పా అధ్యక్షురాలు జి వి రమణి, 34 వార్డు వైకాపా అధ్యక్షుడు పైడి రమణ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపిటిసి సభ్యుడుని పరామర్శించిన దాట్ల బుచ్చిబాబు



కాట్రేనికోన : మాతృ వియోగంతో బాధపడుతున్న మాజీ ఎంపిటిసి సభ్యుడు కముజు లక్ష్మి రమణారావును మాజీ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పరామర్శించి సంతాపం తెలియజేశారు. ఆయనతో పాటు తెదేపా నాయకులు నాగిడి నాగేశ్వరరావు, ఐ.వి.రావు, విత్తనాల బుజ్జి, నడింపల్లి సుబ్బరాజు, వెంట్రు సుధీర్, మంతెన శ్రీనురాజు, చిక్కాల బాబులు, కిట్టు, దొమ్మేటీ రమణ కుమార్, కాలాడి వీరబాబు, జంగా శ్రీనివాస్, బండారు ఏసు, గుత్తుల సూరిబాబు ఉన్నారు. అదేవిధంగా వైకాపా నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, దొమ్మేటీ రాము, సంసాని నాగేశ్వరావు, కొవ్వూరు బుల్లిరాజు, వనచర్ల వెంకటేశ్వరరావులు కూడా పరామర్శించారు.

## పర్యావరణాన్ని రక్షించాలి



అరకు: అరకులోయ మండలంలో ఏకలవ్య పాఠశాలలో కొత్తగ విధుల్లోకి వచ్చిన పాఠశాల ప్రిన్సిపాల్ సన్యాసినాయుడు, సిబ్బంది ఉమలు మాట్లాడుతు ప్రతి ఒక విద్యార్థి తమ వంతుగా ఒక మొక్క నాటి రక్షించాలని అన్నారు.ముఖ్యంగా ఇదే పాఠశాలలో 7వ, తరగతి చదువుతున్న విద్యార్థి కిల్లో.రాహుల్ పుట్టిన రోజు సంధర్భంగా ఆయనకు పాఠశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది, విద్యార్ధులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా రాహుల్ తల్లి, తండ్రులును ఆహ్వానించిన అనంతరం రాహుల్ తల్లి, దండ్రులు మొక్కలు తీసికెళ్ళి పాఠశాలలో నాటి ప్రతి ఒక విద్యార్థి రాహుల్ ని ఆదర్శంగా తీసుకొని మొక్కలు నాటే కార్యక్రమం చెయ్యాలని పాఠశాల ప్రిన్సిపాల్ సన్యాసినాయుడు విద్యార్ధులకు కోరారు.

## కొనసాగుతున్న వాలంటీర్ల ఇంటర్వ్యూలు

విజయనగరం : విజయనగరం కార్పొరేషన్ పరిధిలోని వార్డు వాలంటీర్ల ఎంపికకు సంబం ధించి ఇంటర్వ్యూలు గురువారం కూడా కొనసాగాయి. నాలుగ ఫ్యానల్స్‌గా అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. అభ్యర్ధుల ఒరిజినల్ సర్టిఫికేట్స్‌ను పరిశీలించారు. గురు వారం ఇంటర్వ్యూలకు 248 మందికి ఇంటర్వ్యూలకు హాజరు కావాలని మెసేజ్‌ల రూపంలో సమాచారం అందిం చారు. అభ్యర్ధుల చదువుతో పాటు సామాజిక స్పృహ, తదితర అంశాలను పరిగణలోనికి తీసుకుని మార్కులను కేటాయించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, కనక మహాలక్ష్మి, హరిదాసు, ప్రసాద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మళ్ళీ టోల్ బాదుడు... సిద్దమవుతున్న యాజమాన్యం

### -ఆందోళనలో స్థానికులు





గాజువాక: స్థానికులు పోరాటం ఫలితంగా అగనంపూడి టోల్ ప్లాజా తరలింపు జరిగి మూనాళ్ళకాకముందే మళ్ళీ అగనంపూడి టోల్ ప్లాజాను తెరుస్తారన్న వార్త స్థానికులను కలవరం పెడుతుంది. ఇందుకు సంబందించిన నోటీసును గురువారం టోల్‌ప్లాజా వద్ద అట్టించారన్న ప్రచారం జోరుగా సాగడంతో స్థానికులు, వాహనదారులు ఆందోలన బాట పట్టారు. 1998సం.లో ప్రారంభమైన టోల్‌ప్లాజా వాహనదారులనుంచి వసూళ్లకు తెరలేపింది. నగరం నుంచి అగనంపూడి మీదుగా అనకాపల్లికి, అనకాపల్లి నుంచి అగనంపూడి మీదుగా నగరానికి వేల సంఖ్యలో వాహనదారులు రాకపోకలు సాగిస్తారు. ఫార్మాసిటీ కార్మికులు, ఉక్కుఉద్యోగులు అనేక మంది రాకపోకలు చేయడం, అలాగే నగరానికి వ్యాపార, విద్య, తదితర పనుల నిమిత్తం అనేక మంది రాకపోకలు కొనసాగించడంతో టోల్ వసూళ్ళవలన ఆర్ధికంగా బారీగా నష్టపోవడం జరిగేది. టోల్ ప్లాజా జీవీయంసీ నిబంధనలకు వ్యతిరేకంగా ఉందని స్థానికులు గుర్తించడంతో ఆందోళనబాట పట్టారు. సుమారు 10సం. పోరాటం చేయడంద్వారా స్థానిక ఎమ్మెల్యే చొరవతో 2014లో జరిగిన ఎన్నికలలో టోల్ గేట్ తొలగించేందుకు చర్యలు చేపడతామని భాజపా ఎన్నికల మేన్‌ఫెస్టోలో చేర్చింది. అయినా టోల్ ప్లాజా కొనసాగడంతో స్థానిక ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు చొరవతో గాజువాక బార్ అసోషియోషన్ ఆధ్వర్యంలో 2019 ఫిబ్రవరిలో హైకోర్టులో దావా వేయడం, కోర్టు స్పందించి నేషనల్ హైవేఆదారిటీకి వ్యతిరేకంగా టోల్ ప్లాజాను తొలగించాలని కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. అనంతరం అప్పటి జిల్లాకలెక్టర్ బాస్కరరావు చొరవతో మార్చి 8, 2019 నుంచి టోల్‌ప్లాజా వసూళ్ళను ఆపేసి టోల్‌ప్లాజాను తొలగించారు. అయితే జీవీయంసీ టోల్‌ప్లాజా స్ట్రేక్చర్‌ను తొలగించలేదు. అయితే ఈ నేపద్యంలో మళ్ళీ నేషనల్ హైవే ఆదారిటీ ఆఫ్ ఇండియా సుప్రీం కోర్టును ఆశ్రయించడంతో

టోల్‌ప్లాజా మళ్ళీ తెరిచేందుకు కోర్టు ఉత్తర్వులు మంజూరు చేసింది. ఈ నేపద్యంలో సోమవారం లేదా మంగళవారం మళ్ళీ టోల్‌ప్లాజా పున:ప్రారంభం అవుతుందన్న వార్త దావనంలా వ్యాపించిడంతో స్థానికులు ఆందోళనకు దిగారు.

ఆందోళనలో స్థానికులు.... త్వరలోనే మళ్ళీ టోల్ ప్లాజా తెరుస్తారని తెలిసిన స్థానికులు అగనంపూడి టోల్‌ప్లాజా వద్ద స్థానికులు ఆందోళన బాట పట్టారు. ఈ సంధర్బంగా అగనంపూడి అభివృద్ధి కమిటీ చైర్మన్ బలిరెడ్డి సత్యన్నారాయణ మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా సమస్యను పరిష్కరించగా మళ్ళీ టోల్‌ప్లాజా పున:ప్రారంభం అవుతున్న వార్త దారుణమని మండిపడ్డారు. అదే నిజమైతే ఎంతటికైన తెగించేందుకు స్థానికులు సిద్దంగా ఉన్నారని హెచ్చరించారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి దృష్టి పెట్టాలని, టోల్‌ప్లా జా కష్టాల నుంచి శాశ్వతంగా విముక్తి చేయాలని కోరారు.

## పిల్లావారితోటలో ఘనంగా దుర్గాలమ్మవారి పండుగ



చోడవరం : చోడవరం పట్టణం చీడికాడ రోడ్డులోని పిల్లావారితోట వీధిలో దుర్గాలమ్మ వారి పండుగ మహొూత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది ఆషాడ మాసం 3వ లక్ష్మివారం అమ్మవారి పండుగను చేయడం ఆనవాయతీగా వస్తుంది. పండుగ సందర్భంగా తెల్లవారు జాము నుంచి పసుపు, కుంకుమలు, దూపదీప నైవేధ్యాలతో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. స్థానిక మహిళా మండలి వారిచే పారాయణం నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నుంచి తామరచెరువు వరకు అమ్మవారి ఘటాలను చిటికెలు, కోళాటాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చప్పా కామునాయుడు ఆలయ ధర్మకర్త గండి కొండలరావు, గండి ఈశ్వరరావు, రొంగళి పోతురాజు, గండి నాగరాజు, రొంగళి వెంకట సత్యతులసీరావు, రొంగళి వీరుడమ్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ యాజమాన్యాల వైఖరి మారాలి



గాజువాక: స్టీల్ కార్మిక సమస్యలపై ప్రభుత్వ యాజమాన్యాల వైఖరి మారాలని స్టీల్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి వై.టి.దాస్ డిమాండ్ చేసారు. గురువారం స్టీల్ గుర్తింపు యూనియన్ ఆద్వర్యంలో స్టీల్‌ప్లాంట్ లోని ఇ.డి(వర్క్స్)వద్ద స్టీల్ కార్మికుల, ఉద్యోగుల వేతన చర్చలు స్టీల్ బోర్డు ఆమోదం తెలిపిన ''హెచ్ఆర్ఏ''ను చెల్లించాలి అన్న ప్రధాన డిమాండ్‌తో ధర్నా నిర్వహించారు. ప్లకార్డులతో ప్రభుత్వానికి, యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. అనంతరం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇడికి వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా వైటిదాస్ మాట్లాడుతూ వేతన చర్చలు ప్రారంభిస్తారని రెండున్నరేళ్ళు వేచి చూసామని, కాని ఇంతవరకు కార్యరూపం దాల్చకపోవడం దారుణమని మండిపడ్డారు. కర్మాగారానికి లాభాలు వచ్చినప్పుడు ఒప్పందంతో సంబంధంలేకుండా కార్మికులకు వేతనాలు పెంచారా అని ప్రశ్నించారు. 10వ వేతన ఒప్పందానికి మోదీ ప్రభుత్వం నష్టాలతో ముడిపెట్టడం దారుణమని అన్నారు. వేతన ఒప్పందం కార్మికుల హక్కుఅని దీనిని హరించాలని ప్రయత్నం చేస్తే కార్మికలోకం చూస్తూ ఉరుకోదని హెచ్చరించారు. కార్మిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేని యెడల పోరాటం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో యూనియన్ ప్రతినిధులు అయోద్యరాం, రామస్వామి, కె.వి.సత్యన్నారాయణ, గణపతిరెడ్డి, డి.వి.రమణారెడ్డి. కె. ప్రకాశరావు, యం. పెంటయ్య. సి.హెచ్ సన్యాసిరావు టి.జగదీష్, డి.పాండే, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జీవిత లక్ష్యాలతో పాటు యువతకు ఉన్నత వ్యక్తిత్వం

### గీతంలో తూర్పు నౌకాదళ అధికారి కమాండోర్ సుశాంత్ ధామ్



విశాఖపట్నం: జీవిత లక్ష్యాలతో పాటు యువతకు ఉన్నత వ్యక్తిత్వం ఉండాలని తూర్పు నౌకాదళం మేరీటైమ్ వార్‌ఫేర్ సెంటర్ డైరక్టర్ కమాండోర్ సూశాంత్ ధామ్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ ఆద్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు తమ ఎదుగుదలకు కెరీర్ ఎంత ముఖ్యమో వ్యక్తిత్వ వికాసం అంత కీలకంగా భావించాలన్నారు. జీవితంలో విజయాలను అపజయాలను సమానంగా స్వీకరించాలని, వత్తిడులను తట్టుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.కార్యక్రమంలో స్కూల్ గాంధీయన్ స్టడీస్ డైరక్టర్ బి.నళినీ, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

### చోడవరంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుకర్



చోడవరం : 2024 జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో చోడవరం నియోజకవర్గంలో బి.జె.పి అభ్యర్ది గెలవడమే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేయాలని, దీనికి కార్యకర్తలు, అభిమానులు సంఘటితమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బి.జె.పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుకర్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. పట్టణంలోని జవహార్ క్లబ్ సమావేశమందిరంలో గురువారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. నియోజక వర్గంలోని విస్తృత స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పధకాలు తీసుకువెళ్ళాలని అలాగే ప్రతి మండలంలో వారం రోజుల పాటు గ్రామస్థాయిలో ప్రచారం నిర్వహించి సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నగంటి అప్పారావు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ పథకాలు ప్రతి కార్యకర్త అవగాహన చేసుకుని వాటిని ప్రజలలోకి తీసుకువెళ్ళా లన్నారు.నియోజకవర్గం లోని 109 గ్రామాలలో విరివిగా ప్రచారం చేసి ఒక్కో గ్రామం నుంచి 25 మందికి తక్కువ కాకుండా సభ్యత్వం నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి సీనియర్ నాయకులు ఏఆర్.జె.శర్మ, జిల్లా సభ్యత్వ ప్రముఖ గాదె శ్రీనివాసులు, జిల్లా ఇన్‌చార్జి వేణుగోపాల్, చోడవరం అసెంబ్లీ కన్వీనర్ గల్లా రాజేశ్వరి, కోకన్వీనర్ యర్రంశెట్టి గోపి,వెంకటరమణ, వరప్రసాద్, పోతన శ్రీనివాస్, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## టోకురు బాలికల ఆశ్రమ పాఠశాలలో

### యస్ఎండీసి కమిటీ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ కార్యక్రమం



అనంతగిరి : అనంతగిరి మండలంలోని టోకురు పంచాయతీ,. టోకురు బాలికల ఆశ్రమ పాఠశాలలో యస్ ఎం డీసి కమిటీ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు మన్మధరావు కమిటీ చైర్మేన్ కిల్లో మోస్య పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో కమిటీ చ్కెర్మన్ కిల్లో మొస్య మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సహకారం అందిపుచ్చుకొన్ని విద్యార్థినులు బాగా చదువుకోవాలని కోరారు స్కూల్ సమ స్యలుపాడేరు ఐటిడిఎ పీవో గారు ద ృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు పాఠశాలలో లెక్కల్ మాష్టారు ను వెంటనే నియమించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు తో కలిసి బూట్లు నైట్ డ్రెస్సులు జంబుకానాలు పంపిణీ చేశారు పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని పిల్లలకు చెప్పారు.

తదుపరి మొక్కలు నాటారు ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థునులు పాల్గొన్నారు,

## పచ్చని మొక్కలే కానుకలుగా బహూకరణ:డా.సతీష్



కాకినాడ : ప్రముఖ వ్యక్తులతోపాటు క్లబ్ సభ్యులను అభినందిస్తూ ఇచ్చే కానుకల స్థానంలో పచ్చని మొక్కలనే బహుమతులుగా అందించేకార్యక్రమాన్ని అమలులోకి తీసుకువచ్చామని రోటరీ గోల్డెన్ జూబ్లీ అధ్యక్షులు డా. సతీష్ కార్యదర్శి అజయ్ రెడ్డిలు వివరించారు. సమావేశాలలో ముఖ్యఅతిధులకు, సభ్యుల వివాహ జన్మదినోత్సవ సందర్భంగా రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ కానుకగాపచ్చని మొక్కలు అందిస్తున్నామని దీని ద్వారా పర్యావరణ పరిరణతోపాటు మొక్కలు పెంచే అలవాటును కుటుంబ సభ్యులలో కల్పిస్తున్నామని వారన్నారు. పచ్చని మొక్కలు లేకపోవడంవల్ల ఇటీవల వాతావరణ మార్పులద్వారా ఉష్ణోగ్రతలు అధికంగా పెరిగి అందరూతీవ్రంగా ఇబ్బందులు పడ్డామన్న అంశాన్ని వారు గుర్తుచేసారు.

## నిషేధిత గుట్కా విక్రయాలకు అడ్డా..... గాజువాక...?

- -దాడులు న్విహిస్తున్న మారని వైనం
- -వ్యాపారస్తులకు కొమ్ముకాస్తున్న...... సంఘవిద్రోహశక్తులు....?
- -ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న వ్యాపారస్తులు
- -నిద్ర మత్తులో ఆహారభద్రతాధికారులు........



గాజువాక: నిషేదిత గుట్కాల అమ్మకాలకు గాజువాక అడ్డాగా మారిందనే ఆరోపణలు బలంగా వీస్తున్నాయి. నిత్యం దాడులు నిర్వహిస్తున్నా వ్యాపారస్తులు మాత్రం తమ వైఖరిని మార్చుకోకపోవడంపై అధికారులు తలలు పట్టుకుంటున్నట్లు తెలుస్తుంది. నిషేదిత గుట్కాల అమ్మకాలు రోజురోజుకు జోరుగా సాగుతున్నాయి అనడానికి పట్టుబడుతున్న నిషేదిత గుట్కాలే సాక్షాలుగా నిలుస్తున్నాయి. దాడులలో నిత్యం ఎక్కడో ఒక దగ్గర లక్షల విలువగల గుట్కాలతో వ్యాపారస్తులు పట్టుబడుతున్నారు. చట్టంలోని లొసుగులను వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటూ పదేపదే వ్యాపారాలను కొనసాగిస్తున్నట్లు ప్రజాసంఘాల వాదన. ఓ బడావ్యాపారి అర్ధరాత్రి ఎవరులేని పమయంలో గుట్టు చప్పుడు కాకుండా అక్రమ మార్గంగుండా సరుకులను చేరవేసి రిటైల్ అమ్మకాలకు ఆజ్యం పోస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. దాడులలో పట్టుబడిన సరైన చట్టపరమైన శిక్షలు లేకపోవడం, చిన్న మొత్తంలో జరిమానా విధించడంతో వ్యాపారస్తులు అమ్మకాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. మొన్న పెదగట్యాడ, నిన్న దువ్వాడ, నేడు అక్కిరెడ్డిపాలెం ఇలా గుట్కాల అమ్మకాలకు గాజువాక అడ్డాగ మారిందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిషేదిత గుట్కాలపై పోలీసులు దాడులు నిర్వహిస్తున్న చాపక్రింద నీరులా వ్యాపారం వేళ్ళూలిందనే ప్రచారం జోరుగా సాగుతుంది. నిషేదిత గుట్కాలను తిని వినియోగదారులు ఆనారోగ్యంపాలవడంతోపాటు, చివరికి ప్రాణాలుకూడా పోగొట్టుకుంటున్నారు. ఇవేమి పట్టని వ్యాపారస్తులు వినియోగదారుల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూ నాలుగురాళ్ళు వెనకేసుకుంటున్నారనే వాదన బలంగా వీస్తుంది. వీటిన అరికట్టవలసిన ఆహార భద్రతాధికారులు వ్యాపారస్తులకు కొమ్ముకాస్తు, కాసులకు కక్కుర్తిపడి అటుగా చూడకంపోవడపై సర్వత్ర విమర్శలు వెళ్లువెత్తుతున్నాయి. తక్కువ పెట్టుబడితో కోట్లు వంపాటగ్టట్టకొంన్న వ్యాపారస్తులు తమ వ్యాపారం మూడు పేకెట్లు, ఆరుబస్తాలుగా విస్తరించేందుకు సంబంధిత విభాగాలలోని కొంతమంది అధికారుల చేతులను బలంగా తడపడంతోపాటు, తమ వ్యాపారానికి ఎటువంటి ఆటంకం రాకుండా అన్నివేళల అండగా నిలిచేందుకు కొంతమంది సంఘవిద్రోహశక్తులను కూడా తమ వెనుక పెట్టుకుంటున్నారనే ఆరోపణలు వెళ్ళువెత్తుతున్నాయి. వీరికి నెలవారి మమోళ్ళు దండిగానే ఇస్తున్నట్లు ప్రచారం వుంది. ఎన్నో ఏళ్ళుగా అలవాటు పడ్డ వ్యాపారస్తులు మరో వ్యాపారం చేసిన తక్కువ కాలంలో తక్కువ పెట్టుబడితో సులువుగా కోట్లు సంపాదించే వీలులేకపోవడంతో పట్టుబడ్డ అదేవ్యాపారాన్ని మళ్ళీ కొనసాగించడం గమనార్హం. దగ్గరలోనే దువ్వాడ రైల్వే స్టేషన్ వుండడం తద్వారా సరుకును అక్రమమార్గంగుండా సరుకును తరలించడం, ఇంకొకవైపు నగరంలోని బడా వ్యాపారస్తుల నుంచి ఎవరికంట పడకుండా పెద్దమొత్తంలో గుట్కాను గాజువాకలోని కొంతమంది వ్యాపారస్తులకు చేరుతుందేనిది బహిరంగరహస్యం. అయితే గతంలో ఒక వ్యక్తి గాజువాక మొత్తాన్ని గుప్పెట్లో పెట్టుకొని వ్యాపారాన్ని కొనసాగించడం, తనవద్ద తీసుకుంటే ఎటువంటి ఇబ్బంది రాదని అమ్మకందారులకు బరోసా ఇచ్చి వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించాడనే వాదన లేకపోలేదు. దీనికి పోటీగా కణితిరోడ్డు వంటిల్లు సమీపంలో ఒకరు, హైస్కూల్ రహదారి సమీపంలో మరోకరు ఈ వ్యాపారాన్ని నమ్ముకొని జేబులు నింపుకుంటున్నారు. ఈ ముగ్గురికి సంఘవ్యతిరేక శక్తులతోపాటు అధికారపార్టీకి చెందిన కొంతమంది వైట్‌కాలర్స్‌కూడా అండగా ఉన్నాయనే ప్రచారం జోరుగా వినిపిస్తుంది. వ్యాపార విస్తరణలో భాగంగా కొమ్ముకాస్తున్న కొంతమంది సంఘవిద్రోహశక్తులకు వాటాల పంపకంలో తెడా ఉన్నట్లు, ఏ క్షణమైన దాడులు చేసుకునే అవకాశం ఉందనే గుసగుసలు వినబడుతున్నాయి. ఇదిఇలావుంటే గత సిపి యోగానంద్ ఆదేశాలతో పోలీసులు ముమ్మరంగా దాడులు చేయడంతో వ్యాపారం కొంత సన్నగిల్లిన, తరువాత మళ్ళీ విజృబించిందని ప్రస్తుత అధికారులు జోరుగా దాడులు నిర్వహిస్తున్నారు. అసలు ఈ వ్యాపారానికి ఆహార భద్రతాధికార్లే కళ్ళేం వేయవలసి వుండగా కనీసం అటుగా చూడకపోవడం, ఫిర్యాదులను కూడా పట్టించుకోకపోవడం ఈ వ్యాపారాన్కి అడ్డు అదుపులేకుండా పోయింది. నగరానికి ధీటుగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న గాజువాకలో గుట్కామఫీయా పేట్రేగిపోతుండడంతో ప్రజలు ఆందోలనకు గురౌవుతున్నారు. విష సంస్కృతికి స్వస్తి చెప్పేందుకు అధికారగణం దృష్టి పెట్టాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి. ఇప్పటికైన సంబంధిత అధికారులు దీని మూలాలను సమూలనంగా పెకిలించిననాడే సమస్య పరిష్కారం అవుతుందని అందుకు ఖాకీలు తమ మూడో కన్ను తెరిచి నిషేదిత గుట్కా సామ్రాజ్యాన్ని సమ్మూలనంగా నిర్మూలించి నిషేధిత గుట్కా రహిత గాజువాకగా తీర్చిదిద్దాలను ప్రజా సంఘాలు, స్థానికులు కోరుతున్నారు.



దీనిపై గాజువాక సి.ఐ. కోరాడరామారావు వివరణ కోరగా.......... సమచారం మేరకు దాడులు నిర్వహిస్తున్నామని, పట్టు బడినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని, నిందుతులు ఎంతటివారైన ఉపేక్షించేది లేదని, సమాచారం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.

# కొత్త గవర్నర్ కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం



విజయవాడ : ఆంధ్రప్రదేశ్ కొత్త గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ఈ నెల 24న ప్రమాణ స్వీకారం చేయనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన అధికారిక నివాసం రాజ్ భవన్‌ను ముస్తాబు చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన రోజునుంచే గవర్నర్ కొత్త రాజ్ భవన్‌లో నివాసం ఉంటారని జేఏడీ కార్యదర్శి సిసోడియా తెలిపారు. బెజవాడలో రాజ్ భవన్‌గా ఖరారు చేసిన ఇరిగేషన్ భవనాన్ని గురువారం గవర్నర్ కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా, సిసోడియాతో కలిసి పరిశీలించారు. అనంతరం సిసోడియా మీడియాతో మాట్లాడుతూ.. గవర్నర్‌కు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. ఒక దర్బార్ హాల్, ఒక మీటింగ్ హాల్, ఏడు బెడ్ రూమ్స్, ఏడు ఆఫీస్ రూమ్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ నెల 23 నాటికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి గవర్నర్ కోసం భవనాన్ని ముస్తాబు చేస్తామని వెల్లడించారు. భద్రతా విషయాల రీత్యా కూడా భవనం బాగుందన్నారు.



విశాఖపట్నం మెట్రో ప్రాంతీయ అభివృద్ధి సంస్థ (వి.ఎం.ఆర్.డి.ఎ) చైర్మెన్‌గా నియమితులైన మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివసరావు ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర వైస్సార్సీపీ కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు మరియు అంతకాపల్లి సర్పంచ్ చొక్కాకుల గోవింద్ దుస్సాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.

# ఏపీకి ప్రత్యేక హోదా అవసరం...



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఆవశ్యకతను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డి మరోసారి లోక్‌సభలో నొక్కి చెప్పారు. ఆయన గురువారం లోక్ సభలో హోదాపై కేంద్రాన్ని నిలదీశారు. ఏపీకి ప్రత్యేక హోదా అవసరమని, హోదాపై సభలో ఇచ్చిన ఏ వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదని కేంద్రం తీరును మిథున్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిందని, గడిచిన అయిదేళ్లలో ఏపీకి ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలు అందలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. విభజన చట్టంలో కేంద్రం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇక బడ్జెట్‌లో కడప స్టీల్ ప్లాంట్ ప్రస్తావనే లేదని ఎంపీ విమర్శించారు. ఎంపీ మాట్లాడుతూ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ..ఏపీకి రూ.60వేల కోట్ల రెవెన్యూ లోటుతో ఉంది. రాజధాని లేదు. మౌలిక వసతులు లేక రాష్ట్రం ఎలా ముందుకు పోతుంది. వెనుకబడిన జిల్లాలకు గత రెండేళ్ల నుంచి నిధులు విడుదల కావడం లేదు. స్టీల్ ప్లాంట్, దుగరాజుపట్నం, పారిశ్రామిక కారిడార్ హామీలు ఏమైపోయాయి. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి ఖర్చును కేంద్రమే భరించాలి. 15వ ఆర్థిక సంఘం 2011 జనాభా లెక్కలు తీసుకుంటే ఏపీపై ప్రతికూల ప్రభావం పడుతుంది. వచ్చే రెండేళ్లలో ప్రతి ఇంటికి మంచినీళ్లు ఇవ్వాలన్నది మా ప్రభుత్వ సంకల్పం.

ప్రభుత్వ కాంట్రాక్టులు చేస్తున్న వారిపై జీఎస్టీ పెనాల్టీ విధిస్తున్నారు. ప్రభుత్వం జీఎస్టీ చెల్లించడం లేదు. దీనిపై సరైన యంత్రాంగం తయారు చేయాలి. అని కోరారు.







• VIJAYABHANU - Visakhapatnam •
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com